# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | గురువారం • 6-4-2023 • సంపుటి:7 • సంచిక:65 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


చైత్రమాసం, గురువారం, తిథి: శుక్లపక్ష పౌర్ణమి, ఉ.10.04 నుంచి రేపు ఉ.10.21 వరకు, నక్షత్రం: చిత్త, మ.12.41 నుంచి రేపు మ.1.33 వరకు, వర్జ్యం: సా.8.59-10.38 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.54-మ.12.43 వరకు, రాహుకాలం: మ.1.50-3.22 వరకు

## దేశంలో మరోసారి కరోనా కలవరం..

### 4 వేలు దాటిన కొత్త కేసులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** మూడేళ్లు గడిచినా దేశంలో కరోనా వైరస్ ప్రభావం ఇంకా తగ్గలేదు. ఇటీవల మరోసారి కొత్తకేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. 24 గంటల వ్యవధిలో నాలుగు వేలమందికి పైగా కరోనా బారినపడ్డారని బుధవారం కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిన్న1,31,086 వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. 4,435 కేసులు ..మిగతా 2లో

## బంగారం భగభగ..



### తులం రూ.65 వేలకు చేరే అవకాశం..!

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ..మిగతా 2లో

# బండి సంజయ్ అరెస్ట్..



### టెన్త్ హిందీ పేపర్ లీక్ కేసులో ఏ1గా నమోదు

### 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తలపించేలా..

కోర్టు ముందుకు

కోర్టు వద్ద బీజేపీ శ్రేణుల ఆందోళన

హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు

కారణం చెప్పకుండా అరెస్టు చేస్తారా..?

బీజేపీ నేతల ఆగ్రహం

అరెస్టుపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరా

**వరంగల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను మంగళవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో టెన్త్ హిందీ ప్రశ్నపత్రాన్ని బయటకు తీసుకొచ్చిన కేసులో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో బండి సంజయ్‌ను ఏ1గా చేర్చారు. ఏ2గా ప్రశాంత్, ఏ3గా మహేశ్, ఏ4గా మైనర్ బాలుడు, ఏ5గా మోతం శివగణేశ్, ఏ6గా పోగు సురేశ్, ఏ7గా పోగు శశాంక్, ఏ8గా దూలం శ్రీకాంత్, ఏ9గా పెరుమాండ్ల శార్మిక్, ఏ10గా పోతబోయిన వసంత్ పేర్లను చేర్చారు. సంజయ్‌పై కమలాపూర్ పోలీసులు తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్, 1997 లోని సెక్షన్ 5 కింద కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 120 బీ, సెక్షన్ 420 కింద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో బండి సంజయ్‌ను పోలీసులు హనుమకొండ కోర్టు కాంప్లెక్స్ పక్కనే జడ్జి అనిత రాపోలు ఎదుట ప్రవేశపెట్టారు. అయితే బండి సంజయ్‌ని జడ్జి ఎదుట ప్రవేశపెట్టేందుకు తీసుకువస్తున్నారని బీజేపీ కార్యకర్తలకు సమాచారం తెలియడంతో అక్కడికి భారీగా చేరుకున్నారు. బీజేపీ లీగల్ సెల్ ..మిగతా 2లో



## ప్రధాన సూత్రధారి ఆయనే

### ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర

లీకేజీకి ముందుకు ఫోన్ సంభాషణలు

బండి సంజయ్ ఫోన్‌లో కీలక ఆధారాలు

ఫోన్ దొరికితే కీలక ఆధారాలు లభ్యం

వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

**వరంగల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** టెన్త్ హిందీ పేపర్ లీకేజీలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ కార్యకర్త ప్రశాంత్ కీలకంగా వ్యవహరించారని వరంగల్ సీపీ రంగనాథ్ పేర్కొన్నారు. వీరిద్దరూ సోమవారం ..మిగతా 2లో

## సుప్రీంకోర్టులో విపక్షాలకు షాక్..



### సీబీఐ, ఈడీ దుర్వినియోగంపై పిటిషన్ తిరస్కరణ..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** సుప్రీంకోర్టులో విపక్షాలకు చుక్కెదురైంది. సీబీఐ, ఈడీలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని బీఆర్ఎస్ సహా 14 రాజకీయ పార్టీలు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. నాయకుల అరెస్టులపై నిర్దిష్ట మార్గదర్శకాలు ఇవ్వాలని విపక్షాలు చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. నిర్దిష్ట కేసు వివరాలు లేకుండా మార్గదర్శకాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. సామాన్యుడికి, ..మిగతా 2లో

## అరుణాచల్‌పై భారత్‌కు అమెరికా మద్దతు..!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టడంతో ఇరు దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలను పెంచింది. డ్రాగన్ తీరును భారత్ తీవ్రంగా ఖండించింది. అయితే, చైనా మాత్రం తన చర్యను సమర్థించుకుంటూ దుర్నీత్య నీతిని మరోసారి బయటపెట్టింది. తమకు ఆ హక్కు ఉందంటూ నోరుపారేసుకుంది. ఈ వ్యవహారంలో భారత్ అభ్యంతరాలపై చైనా విదేశాంగ శాఖ ..మిగతా 2లో

## ప్రియమైన మోదీ కాదు.. పిరమైన మోదీ..

### పేపర్ లీక్‌ల వెనుక బీజేపీ హస్తం

### పేపర్ లీకేజీ, ధరల పెరుగుదలపై మంత్రి కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** గత కొంతకాలంగా భారీగా పెరుగుతున్న ధరలతో సామాన్యుల జీవితాలు కుదేలవుతున్నాయి. నిత్యవసర వస్తువుల నుంచి మొదలు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సహా అన్ని ధరలు అన్నీ ఆకాశన్నంటడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఈ పరిస్థితిపై మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం ..మిగతా 2లో

## పట్టపగలు దొరికిన దొంగ

### సూత్రధారి, పాత్రధారి ఆయనే



అధికారం కోసం ఏమైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు

బీజేపీ క్షుద్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు

దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** బీజేపీ క్షుద్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పదో తరగతి పేపర్ లీకేజీల వ్యవహారంలో సూత్రధారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ..మిగతా 2లో

## హనుమాన్ జయంతిని ప్రశాంతంగా జరుపుకోండి




### రాష్ట్రాలకు కేంద్రం అడ్వైజరీ

**న్యూఢిల్లీ:** శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఇటీవల పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. హనుమాన్ జయంతి (ఏప్రిల్ 6)ఉత్సవాలకు అడ్వైజరీ జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ ట్విటర్లో వెల్లడించింది. 'హనుమాన్ జయంతి ఏర్పాట్ల నిమిత్తం అన్ని రాష్ట్రాలకు హోంశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. పండగ ..మిగతా 2లో

### మంచిమాట

నిరాశ ఓటమికి ముఖ ద్వారం లాంటిది. అక్కడి నుంచి ఎంత త్వరగా బయటపడితే విజయం అంత త్వరగా లభిస్తుంది.

శుభోదయం

## బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం



### రేపు బీజేపీ సామూహిక ప్రతిజ్ఞలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పదో తరగతి హిందీ పరీక్ష పేపర్ లీక్‌లో ప్రమేయం ఉందన్న ఆరోపణలపై మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేసిన సంగతితెలిసిందే. బండి సంజయ్ అరెస్ట్‌తో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు నిరసనలు ..మిగతా 2లో

## ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే పేపర్ లీకేజీలు..



### విద్యా శాఖ మంత్రి సబిత

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాటు చేయాలనే ఉద్దేశంతోనే పదో తరగతి ప్రశ్నపత్రాలు బయటకు తీసుకొచ్చి వైరల్ చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ..మిగతా 2లో

## టెన్త్ పేపర్ లీకేజీ కుట్రలో ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు

### మంత్రి శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్):** పదో తరగతి పేపర్ లీకేజీ కుట్రలో ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేపర్ ..మిగతా 2లో




# బంగారం భగభగ..

(మొదటిపేజీ తరువాయి)

ఆకాశాన్నంటాయి. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు భగభగమంటున్నాయి. సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,030 పెరిగి రూ.61,360కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర 56,350గా ఉంది. 22 క్యారెట్ల బంగారం తులంపై రూ.950 పెరిగింది. ఈ ధరలు ఇంతటితో ఆగిపోయే అవకాశం లేదు. రాబోయే రోజుల్లో రూ.65 వేలకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ డాలర్ రేటు పడిపోవడం, యూఎస్ వడ్డీ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకోవడం, చమురు ధరలు పెరగడం వంటి అంశాలు బంగారం పెరుగుదలకు కారణమయ్యాయి. బంగారం ధరలకు బెంచ్ మార్క్‌గా పరిగణించబడే యూఎస్ డాలర్ గత కొద్ది రోజుల నుంచి హెచ్చుతగ్గులకు లోనవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. బంగారం ధరలు భవిష్యత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగారం కొనుగోలు చేసేందుకు జనాలు జ్యువెలరీ షాపుల వద్ద ఎగబడుతున్నారు.

# దేశంలో మరోసారి కరోనా కలవరం..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాయి. దాంతో రోజువారీ పాజిటివిటీ రేటు 3.38 శాతానికి చేరింది. గత కొద్దిరోజులుగా కరోనా వైరస్ విస్తరిస్తుండటంతో క్రియాశీల కేసులు 23,091(0.05శాతం)కి ఎగబాకాయి. రికవరీ రేటు 98.76 శాతంగా ఉంది. మొత్తం మృతుల సంఖ్య 5,30,916గా ఉంది. ఇప్పటివరకూ 220.6 కోట్ల టీకా డోసులు పంపిణీ అయ్యాయి. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో క్రియాశీల కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత వ్యాప్తిని కట్టడిలో ఉంచేందుకు ఇటీవల ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. అందరూ కరోనా నియమావళిని పాటించాలని కోరింది.

# సుప్రీంకోర్టులో విపక్షాలకు షాక్..

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ నాయకులకు వేర్వేరు న్యాయ సూత్రాలు ఉండవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. రాజకీయ నాయకులకు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించలేం అని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని విపక్షాల తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. విపక్షాల స్పేస్ తగ్గిందని కోర్టులను ఆశ్రయించడం సరికాదు, దానికి సరైన వేదిక రాజకీయాలే అని సుప్రీకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. రాజకీయాల్లోనే ఈ అంశాన్ని తేల్చుకోవాలని హితవు పలికింది.

### మీడియా ఛానెల్‌ను నిషేధించకూడదు..

మలయాళ వార్తా ఛానెల్ 'మీడియావన్'కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. భద్రతా కారణాల రీత్యా ఈ ఛానల్‌పై కేంద్రం విధించిన నిషేధాన్ని సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నందున కారణంతో ఓ మీడియా సంస్థ గొంతు నొక్కలేరని వ్యాఖ్యానించింది. భద్రతా కారణాల రీత్యా మీడియావన్ ప్రసారాలను నిలిపివేస్తూ, ఆ ఛానెల్ లైసెన్సును రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం గతేడాది జనవరి 31 ఆదేశాలు ఇచ్చింది. కేంద్రం నిర్ణయాన్ని కేరళ హైకోర్టు కూడా సమర్థించింది. దీంతో ఆ మీడియా ఛానెల్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ నిషేధంపై గతేడాది మార్చిలో స్టే విధించింది. తాజాగా దీనిపై మరోసారి విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. మీడియా స్వతంత్రతపై కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఒక ఛానెల్ ప్రసారం చేసిన విమర్శనాత్మక అభిప్రాయాలను దేశ వ్యతిరేకంగా పరిగణించలేం. ఈ కేసులో మీడియా సంస్థకు ఉగ్రవాదులతో సంబంధమున్నట్లు ఎలాంటి ఆధారాల్లేవు. దేశ భద్రతకు వ్యతిరేకంగా ఎలాంటి ప్రసారాలను గుర్తించలేదు. కేవలం ఊహాగానాలను ఆధారంగా చేసుకుని భద్రతా కారణాలంటూ ఆరోపించకూడదు. ప్రజల హక్కులను తోసిపుచ్చేందుకు దేశ భద్రతను కారణంగా చూపించకూడదు. కేవలం విమర్శలు చేసిందన్న కారణంతో టీవీ ఛానల్ లైసెన్స్‌ను రద్దు చేయడం సరికాదు. మీడియా కచ్చితంగా ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలనే వైఖరిని అనుమతించకూడదు. బలమైన ప్రజాస్వామ్యానికి మీడియా స్వతంత్రత చాలా ముఖ్యం. ప్రజాస్వామ్య సమాజంలో దానిపాత్ర అత్యంత కీలకం' అని సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. మీడియావన్ లైసెన్సులను పునరుద్ధరించకుండా కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఇచ్చిన ఆదేశాలను కోర్టు కొట్టివేసింది.

# అరుణాచల్‌పై భారత్‌కు అమెరికా మద్దతు..!

(మొదటిపేజీ తరువాయి)

అధికార ప్రతినిధి మావో నింగ్ స్పందించారు. ''జాంగ్నన్ (అరుణాచల్ ప్రదేశ్) చైనా భూభాగంలో భాగమే. స్టేట్ కౌన్సిల్ భౌగోళిక పేర్ల నిర్వహణ విభాగం నిబంధనలకు అనుగుణంగానే.. చైనా ప్రభుత్వానికి చెందిన సంబంధిత అధికారులు జాంగ్నన్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లను ప్రమాణికం చేశారు. చైనా సార్వభౌమ హక్కుల పరిధిలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం'' అని నింగ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

### అది భారత్ అంతర్భాగం: వాషింగ్టన్

మరోవైపు చైనా చర్యను అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లోని అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ''ఆ ప్రాంతాన్ని (అరుణాచల్ ప్రదేశ్) మేం సుదీర్ఘకాలంగా భారత్‌లో అంతర్భాగంగానే గుర్తిస్తున్నాం. ప్రాంతాల పేర్లను మార్చడం వంటి చర్యలతో భూభాగాలపై హక్కులు పొందాలనుకునే ఏకపక్ష ప్రయత్నాలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం'' అని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ తెలిపారు.

### అసలేం జరిగిందంటే..

అరుణాచల్‌లోని 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్ భాషల్లో డ్రాగన్ కొత్త పేర్లు పెట్టింది. చైనా పౌర వ్యవహారాలశాఖ మంత్రి ఆదివారం ఈ పేర్లను విడుదల చేశారు. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌లోని 'జాంగ్నన్' అభివర్ణించిన చైనా.. అక్కడి 2 భూభాగాలు, 2 నివాస ప్రాంతాలు, 5 పర్వతాలు, 2 నదులకు కొత్త పేర్లను ప్రకటించింది. అయితే ఈ చర్యపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతున్నామని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు. కొత్త పేర్లను పెట్టడం వల్ల వాస్తవాలు మారవని దుయ్యబట్టారు. అయితే చైనా గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడింది. 2017లో తొలిసారిగా అరుణాచల్‌లోని 6 ప్రాంతాలకు ఇలా చైనీస్ పేర్లను విడుదల చేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లను విడుదల చేసింది. అప్పుడు కూడా తీవ్రంగా ఖండించిన భారత్.. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చి చెప్పింది.

# బండి సంజయ్ అరెస్ట్..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు కూడా చేరు కున్నారు. అయితే ఏ ఒక్కరిని కూడా లోపలికి అనుమతించకుండా అటు కోర్టు గేటు వద్ద, ఇటు జడ్జి ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ శ్రేణులు కూడా అక్కడకు భారీగా చేరుకున్నారు. ఇరు వర్గాలు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. కరీంనగర్‌లో బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం పీఎస్‌కు తరలించారు. అక్కడ్నుంచి జనగామ పట్టణం మీదుగా పాలకుర్తికి తరలించారు. పాలకుర్తి సీహెచ్‌సీలో బండి సంజయ్‌క్కు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ మెజిస్ట్రేట్ ఎదుట సంజయ్‌ను పోలీసులు హాజరు పరిచారు. టెన్త్ హిందీ ప్రశ్నపత్రం లీక్ కేసులో బీజేపీ కార్యకర్త బూరం ప్రశాంత్‌ను మంగళవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

### కారణం చెప్పకుండా అరెస్ట్ చేస్తారా?: ఈటల, డీకే అరుణ

బండి సంజయ్ అరెస్ట్‌పై బీజేపీ ముఖ్యనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పారు. ఒక ఎంపీని కారణం చెప్పకుండా అరెస్ట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ చెప్పినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు, తప్పుదోవ పట్టించేందుకే సంజయ్‌ను అరెస్ట్ చేశారన్నారు. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంజయ్ అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చెప్పారు. బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని.. ప్రజలు త్వరలోనే ఆ పార్టీకి బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అని కూడా చూడకుండా అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్యగా అరుణ అభివర్ణించారు.

### హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు

సంజయ్ అరెస్ట్‌పై బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఆ పార్టీ నేతలు హౌస్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అర్ధరాత్రి ఆయన్ను అక్రమంగా అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. బండి సంజయ్‌ను న్యాయస్థానంలో హాజరుపరిస్తే మరో పిటిషన్ దాఖలు చేసే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. హెబియస్ కార్పస్ బదులు అక్రమ అరెస్ట్ పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశాలను ఆ పార్టీ లీగల్ సెల్ నేతలు పరిశీలిస్తున్నారు. సంబంధిత కోర్టు ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనున్నారు.

### అరెస్టుపై అమిత్‌షా ఆరా..

బండి సంజయ్ అరెస్టును బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. అసలు ఏం జరుగుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. కిషన్ రెడ్డికి ఫోన్ చేశారు. అరెస్టు విషయంపై ఆరా తీశారు. సంజయ్ అరెస్టు పరిణామాలను కిషన్ రెడ్డి అమిత్‌షాకు వివరించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా సంజయ్ అరెస్టుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని న్యాయపరంగా ఎదుర్కోవాలని రాష్ట్ర బీజేపీ నేతలను అధిష్టానం ఆదేశించింది.

### 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

పేపర్ లీకేజ్ కేసులో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు మేజిస్ట్రేట్ కోర్టు 15 రోజుల రిమాండ్ విధించింది. 19 వరకు రిమాండ్ విధించింది. మరోవైపు సంజయ్‌కు ఈ వ్యవహారంతో సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. ఇరు వైపుల వాదనలు విన్న జడ్జి సంజయ్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు, ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఒకవేళ సంజయ్‌కు బెయిల్ రాకపోతే.. ఆయనను ఖమ్మం జైలుకు తరలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, బండి సంజ య్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలని కోర్టును పోలీసులు కోరబోతు న్నట్టు తెలుస్తోంది. రేపు వారు కస్టడీ పిటిషన్ వేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# ప్రధాన సూత్రధారి ఆయనే

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం నుంచే వాట్సాప్ చాటింగ్, వాట్సాప్ కాల్స్ తరుచూ మాట్లాడుకున్నారు. ఆ తర్వాతే హిందీ పేపర్ లీకేజీకి కుట్ర చేశారని సీపీ తెలిపారు. ఈ కేసులో బండి సంజయ్‌ను కోర్టులో హాజరుపరిచామని సీపీ పేర్కొన్నారు. రిమాండ్ రిపోర్టులో బండి సంజయ్‌ను ఏ1గా, ఏ2గా ప్రశాంత్ను చేర్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం నలుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. బూర ప్రశాంత్‌ను నిన్న అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. హిందీ ప్రశ్నపత్రం కమలాపూర్ బాయ్స్ స్కూల్ నుంచి బయటకు వచ్చిందని సీపీ స్పష్టం చేశారు. మొదటగా ఉదయం 11:18 గంటలకు ప్రశాంత్ ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వార్డ్ చేశారు. 11:24 గంటలకు బండి సంజయ్‌కు ఫార్వార్డ్ చేశారు. తర్వాత చాలా మందికి ఫార్వార్డ్ అయింది పేపర్. ప్రశాంత్‌తో పాటు మహేశ్ కూడా చాలా మందికి పంపించారు. ఈటల రాజేందర్, ఆయన ఏపీకు కూడా పంపించారు. వాట్సాప్‌లో ప్రశ్నపత్రాన్ని ఫార్వార్డ్ చేసిన తర్వాత ప్రశాంత్ 149 మందికి కాల్ చేసినట్లు సీపీ స్పష్టం చేశారు.

### ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే సంజయ్, ప్రశాంత్ కుట్ర

ఇక తెలుగు ప్రశ్నపత్రం బయటకు వచ్చిన తరుణంలో.. దీన్ని అవకాశంగా మలుచుని ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ఉద్దేశంతో బండి సంజయ్, ప్రశాంత్ కుట్ర చేశారని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై పేపర్లను లీక్ చేస్తుంది. ఐటీ మంత్రి కేటీఆరే ఇందుకు కారణం అని బండి సంజయ్, ప్రశాంత్ మధ్య వాట్సాప్ చాటింగ్స్ నడిచాయి. ఇవే చాటింగ్స్ మరుసటి రోజు ప్రధాన పత్రికల్లో వచ్చాయని తెలిపారు. హిందీ ప్రశ్నపత్రం లీకైన తర్వాత ప్రశాంత్ పంపించిన సందేశాన్నే బండి సంజయ్ ప్రెస్‌మీట్‌లోమాట్లాడారు. అవన్నీ తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. బండి సంజయ్‌ను ఫోన్ అడిగితే లేదని చెప్పినట్లు సీపీ పేర్కొన్నారు. బండి సంజయ్ ఫోన్ ఇస్తే తమకు కీలక సమాచారం లభిస్తుందన్నారు. ఈ ఫోన్ను కూడా రికవరీ చేస్తాం. తమ పద్ధతుల్లో ముందుకు వెళ్తాం. దానికి కొంచెం సమయం పడుతుందన్నారు సీపీ.

### నిర్దోషి అయితే ఫోన్ ఎందుకు దాచుకున్నారు..?

టెన్త్ పేపర్ లీకేజీ కేసులో బండి సంజయ్ నిర్దోషి అయితే ఫోన్ ఎందుకు దాచుకున్నారు..? తమకు ఎందుకు ఇవ్వట్లేదు అని వరంగల్ సీపీ రంగనాథ్ ప్రశ్నించారు. సంజయ్‌ను జడ్జి ఎదుట ప్రవేశపెట్టిన అనంతరం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో సంజయ్ పాత్ర లేకపోతే ఫోన్ దాచిపెట్టుకోవాల్సిన అవసరం ఏముంది..? ఆయన ఫోన్ ఇస్తే కీలక సమాచారం బయటకు వస్తుంది. ఫోన్ ఎందుకు తేలేదు..? ఆ ఫోన్ తెస్తే అంతా బయటపడుతుంది. నాకేం సంబంధం లేదు.. నన్ను అరెస్టు ఎలా చేస్తారు అని ఫోన్ ఇస్తే ఎవరు ఏంటనేది తేలిపోయేది కదా అని రంగనాథ్ ప్రశ్నించారు. కానీ అది చేయలేదు. ఒకట్రెండు రోజుల్లో డేటా తీసుకుంటాం. వాట్సాప్ వారికి కూడా రెక్వెస్ట్ పంపుతాం. వాట్సాప్ చాట్‌ను రీట్రీవ్ చేస్తామని సీపీ చెప్పారు. కక్షపూరితంగా బండి సంజయ్ను ఇరికించారనేది అవాస్తవం అని స్పష్టం చేశారు.

# పట్టపగలు దొరికిన దొంగ

(మొదటిపేజీ తరువాయి)

బండి సంజయేనని ఆయన ఆరోపించారు. మెదక్లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు. భాజపావి దిగజారుడు రాజ కీయాలని.. అధికారం కోసం ఏదైనా చేసేందుకు ఆ పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారని హరీశ్రావు విమర్శించారు. పిల్లల భవిష్యత్తో ఆటలాడతారా? అని మండిపడ్డారు. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలని సవాల్ చేశారు. పట్టపగలు స్పష్టంగా దొరికిన దొంగ బండి సంజయ్ అని ఆయన ఆరో పించారు. 'వాట్సప్‌లో ప్రశ్నపత్రం పెట్టిన నిందితుడు ప్రశాంత్ బీజేపీ కార్యకర్తా? కాదా? సంజయ్‌కు అతడు ప్రశ్నపత్రం పంపించింది నిజమా? కాదా? రోజుకో పేపర్ లీకేజీ పేరుతో బీజేపీ కుట్రలు పన్నిన మాట వాస్తవమా? కాదా? సంజయ్‌కు ప్రశ్నపత్రం పంపిన ప్రశాంత్.. 2 గంటల్లో 142 సార్లు ఫోన్‌లో మాట్లాడాడు. అందులో భాగంగా సంజయ్‌కు కూడా ఫోన్ చేశాడు. ఇది నిజమా? కాదా? ఈ ప్రశ్నలకు బీజేపీ నేతలు సూటిగా సమాధానం చెప్పాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ నిందితుల విడుదల కోసం బీజేపీ నేతలు ధర్నా చేశారని.. విద్యార్థులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలకు చదువు విలువ తెలియదని ఆక్షేపించారు. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు బీజేపీకి గుణపాఠం చెప్పాలని హరీశ్‌రావు కోరారు. బండి సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరుతున్నట్లు చెప్పారు.

### ఎన్నో కుట్రలు చేశారు..

పేపర్ లీకేజీ కాదు.. గతంలో కూడా బీజేపీ అనేక కుట్రలకు పన్నిందని మంత్రి అన్నారు. 'జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు ఆత్మహత్య పేరుతో గందరగోళం సృష్టించి లబ్ధి పొందాలని చూశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని దెబ్బ తీయాలని చూశారు. ఈడీ, సీబీఐ, ఐటీ నోటీసులిచ్చి కుట్రలు పన్నారు. చివరకు ప్రశ్నపత్రాలు లీకేజీతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. దిగజారి కుట్రలతో పేపర్ లీకవుతుందని ప్రజల్లో గందరగోళం సృష్టించాలని దివాళా, దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

### విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు..

విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతోందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతి పిల్లలతో క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బాలల భవిష్యత్తుతో ఎవరైనా ఆడుకుంటారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలన్నారు. కానీ పిల్లల జీవితాలతో బీజేపీ పార్టీ చెలగాటం ఆడుతోందని అస హనం వ్యక్తం చేశారు. రాజకీయంగా కొట్లాడటం చేతగాక దిక్కుమాలిన, దిగజారుడు రాజకీయాలకు బీజేపీ పాల్పడుతోందని హరీశ్ రావు విమర్శిం చారు. 'పదో తరగతి పిల్లలకు, తల్లిదండ్రులకు ఎక్కడా ప్రశ్నపత్రం లీకవ్వలేదు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ కుట్రలో మనం ఎవరం పడొద్దు. పిల్లలు బాగా చదువుకోవాలని, పిల్లల చదువు మీద దృష్టిపెట్టాలి' అని విద్యార్థులు, వాళ్ల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతీ ఆరుగురిలో ఒకరికి సంతానలేమి..

## డబ్ల్యూహెచ్ఓ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: ప్రతీ ఆరుగురిలో ఒకరు సంతానలేమితో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ( డబ్ల్యూహెచ్ఓ) తన కొత్త నివేదికలో పేర్కొంది. మొత్తం వయోజన జనాభాలో 17.5 శాతం మందికి ఈ సమస్య ఉన్నట్లు తెలిపింది. ఈ సమస్యను అధిగమించేందుకు సంతాన సాఫల్యత చర్యలను చేపట్టాలని, అవి అందరికి అందుబాటులో ఉండాలని డబ్ల్యూహెచ్ఓ సూచించింది. ఈ సమస్యకు ప్రాంతాలతో సంబంధం లేదని, పేద, ధనిక, మధ్య ఆదాయం ఉన్న దేశాల్లో కూడా ఈ సమస్య ఉందని వెల్లడించింది. అధిక ఆదాయ దేశాల్లో ఇది 17.8 శాతం ఉండగా.. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో ఇది 16.5 శాతంగా ఉన్నట్లు తెలిపింది. సాధారణంగా 12 నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం దంపతులు కలుసుకున్నా గర్భం దాల్చని పరిస్థితిని వంధ్యత్వంగా అభివర్ణిస్తారు. ఇంత మంది సంతానలేమి సమస్యను ఎదుర్కొంటున్నారని, సంతాన సాఫల్యత సౌకర్యాలను విస్తరించి, వాటిని అందుబాటు ధరల్లో ఉంచాలని, తక్కువ వ్యయం, భద్రతతో కూడిన విధానాలను తేవాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ టెడ్రోస్ అద్నాం గేబ్రియేసస్ అన్నారు. సంతానలేమి దంపతుల మనోవేధన, సమాజంలో ఓ కళంకం, ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుందని, ప్రజల మానసిక శ్రేయస్సుపై ప్రభావం చూపిస్తుందని నివేదిక వెల్లడించింది. సంతానలేమని నివారణ, నిర్ధారణకు ఐవీఎఫ్ చికిత్స విధానాన్ని అతి తక్కువ కేటాయింపులు, పరిమిత చికిత్స ఉండటం ఇబ్బందిగా మారిందని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఐవీఎఫ్ చికిత్స కోసం భారీగా ఖర్చు చేస్తూ కోట్ల మంది పేదరికంలోకి జారీ పోతున్నారని సంస్థ ప్రతినిధి పాస్కల్ అలాటీ పేర్కొన్నారు. అత్యుత్తమ పాలసీలు, ప్రభుత్వ నిధుల కేటాయింపు ద్వారా ప్రజలు పేదరికంలోకి జారిపోకుండా కాపాడుకోవచ్చని నివేదిక సూచించింది.

# రాజకీయాల్లో చేరట్లేదు..

## ఆ లేఖ ఎవరు పంపారో నాకు తెలుసు

## కన్నడ స్టార్ సుదీప్



బెంగళూరు, ఏప్రిల్ 5: కన్నడ స్టార్ సుదీప్ బీజేపీలో చేరతారంటూ వస్తోన్న ఊహాగానాలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను రాజకీయాల్లో చేరడంలేదని.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేయనున్నట్టు వెల్లడించారు. బుధవారం బెంగళూరులో సీఎం బసవరాజ్ బొమ్మైతో ఆయన సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడంలేదని ఈ సందర్భంగా సుదీప్ స్పష్టం చేశారు. కష్ట సమయంలో తనకు సీఎం బొమ్మై అండగా నిలిచారని.. ఇప్పుడు తాను ఆయనకు మద్దతుగా నిలబడతానన్నారు. బీజేపీ తరపున ప్రచారం చేస్తానని చెప్పానే తప్ప ఎక్కడ నుంచీ తాను పోటీ చేయడంలేదన్నారు.

### సీఎం నాకు 'గాడ్‌ఫాదర్.. 'లాంటి వారు!

సీఎం బొమ్మైతో భేటీ అనంతరం ఇద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం బొమ్మైకు తన మద్దతు ప్రకటించేందుకు వచ్చానన్న సుదీప్.. సీఎం తన గాడ్ ఫాదర్ లాంటివారన్నారు. బొమ్మైను తాను ప్రేమతో, గౌరవంగా 'మామా' అని పిలుచుకుంటానని.. క్లిష్ట సమయంలో ఆయన తనకు అండగా నిలబడ్డారని గుర్తుచేసుకున్నారు. బొమ్మైకి మద్దతు ఇస్తున్నానంటే దానర్థం ఆయన సూచించిన వారందరికీ అన్నారు.

# హనుమాన్ జయంతిని ప్రశాంతంగా జరుపుకోండి

(మొదటిపేజీ తరువాయి)

శాంతియుతంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలి. ఆ సమయంలో శాంతి భద్రతలను పరిరక్షించాలి. సమాజంలో మత సామరస్యానికి భంగం కలిగించే ముప్పును నిరంతరం పర్యవేక్షించాలి'' అని హోంశాఖ రాష్ట్రాలను కోరింది. శ్రీరామనవమి సందర్భంగా ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో తీవ్ర అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది.

### కేంద్రం సాయం తీసుకోండి: కోల్‌కతా హైకోర్టు

నవమి ఉత్సవాల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగి పలు వాహనాలకు నిప్పు పెట్టారు. దుకాణాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనల దృష్ట్యా కోల్‌కతా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు కేంద్ర బలగాల సాయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రం అభ్యర్థనను స్వీకరించి కేంద్ర బలగాలు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించింది. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌పై విచారణ చేసిన న్యాయస్థానం.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

# ప్రియమైన మోదీ కాదు.. పిరమైన మోదీ..

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. 'ఉప్పు పిరం.. పప్పు పిరం.. పెట్రోల్ పిరం.. డీజిల్ పిరం.. గ్యాస్ పిరం.. గ్యాస్‌పై వేసిన దోశ పిరం.. అన్నీ పిరం.. పిరం.. జనం అంత గరం.. గరం' అంటూ ట్వీట్ చేశారు. అందుకే ప్రియమైన ప్రధాని మోదీ కాదు.. పిరమైన ప్రధాని మోదీ అని అంటున్నా అంటూ మంత్రి సెటైర్ వేశారు. ఇంధన ధరలు ఆకాశాన్ని తాకడానికి కారణమైన అదనపు ఎక్సైజ్ సుంకం, సెస్‌ను ఎత్తివేయాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే నిత్యవసర వస్తువుల ధరలు ఏవిధంగా పెరిగాయి? వాటితో సామాన్యులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుపుతూ పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాలకు సంబంధించిన క్లిప్పింగ్‌లను షేర్ చేశారు.

### పేపర్ లీకేజీ కుట్రపైనా మంత్రి కేటీఆర్ ఫైర్

పదో తరగతి ప్రశ్న పత్రం లీకేజీ కుట్ర వెనుక సూత్రధారిగా తేలిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చోని చేతిలో రాయి ఉంటే.. వచ్చి పోయేటోళ్లకు ప్రమాదం.. కానీ అదే పిచ్చోని చేతిలో ఒక పార్టీ ఉంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని మంత్రి హెచ్చరించారు. తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నపత్రాలు లీక్ చేసి అమాయకులైన విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ మరో ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం..

(మొదటిపేజీ తరువాయి)

తెలుపుతున్నారు. అయితే.. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ బీజేపీ నేతలతో తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రేపు బీజేపీ సామూహిక ప్రతిజ్ఞలు చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఎక్కడికక్కడ ప్రతిజ్ఞలు చేయాలని నిర్ణయించారు. కేసుకు, జైలుకు భయపడకుండా కార్యకర్తలు పనిచేసేలా వ్యూహం రచించడంతో పాటు కార్యకర్తల్లో మనోధైర్యం నింపే విధంగా కార్యక్రమాలు చేయాలని తరుణ్ చుగ్ రాష్ట్ర నేతలకు ఆదేశించారు. ఇదిలా ఉంటే.. కొద్దిసేపటి క్రితం హన్మకొండ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ అనిత రాపోల్ ఎదుట బండి సంజయ్‌ను పోలీసులు హాజరుపర్చారు. ఈ నేపథ్యంలో కోర్టు పరిసరాలతో పాటు బండి సంజయ్‌ను తీసుకెళ్తున్న రోడ్డులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో బండి సంజయ్‌ను పోలీసులు వెనుక గేటు నుంచి కోర్టులోకి తీసుకెళ్లారు. ప్రస్తుతం కోర్టులో విచారణ కొనసాగుతోంది.

# ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే పేపర్ లీకేజీలు..

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ నుంచి పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వరకు కుట్ర కోణం దాగి ఉందని మంత్రి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పెద్దల పర్యవేక్షణలోనే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీల కుట్రకు పాల్పడ్డారని మంత్రి పేర్కొన్నారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ఐదు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుగుతారా..? అని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేసిన రాజశేఖర్, పదో తరగతి పేపర్ లీకేజీలో పాత్ర ఉన్న ప్రశాంత్లకు బీజేపీ నాయకులతో సంబంధాలు ఉన్నాయన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పదో తరగతి పేపర్ బయటకు తీసుకొచ్చి వైరల్ చేసిన టీచర్ కూడా బీజేపీ అనుబంధ సంఘం సభ్యులు అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనుకునేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

# టెన్త్ పేపర్ లీకేజీ కుట్రలో ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు

(మొదటిపేజీ తరువాయి)

లీక్ అంశంలో బీజేపీ నేతల ప్రమేయంపై ఆయన మండిపడ్డారు. కొత్త రాష్ట్రం అయినప్పటికీ తెలంగాణ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం బీజేపీ నాయకులు పేపర్ లీక్ చేసి విద్యార్థులను ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమన్నారు. హిందీ పేపర్ లీక్ చేసిన బీజేపీ నాయకుడు వెంటనే ఆ పార్టీ అధ్యక్షునికి పేపర్‌ను పంపించడం, ఆయన వెంటనే మీడియాకు సమాచారం అందించడం కుట్రలో భాగమే అని మండిపడ్డారు. పేపర్‌ను వెంటనే వందల వాట్సప్ గ్రూపులకు షేర్ చేసి విద్యార్థులను భయాందోళనలకు ఎందుకు గురి చేశారు? అని ప్రశ్నించారు. పేపర్ బయటికి వచ్చిందని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి సమాచారం ఎందుకు వెళ్ళింది? అంటూ ప్రశ్నల వర్షం కురిపంచారు. బీజేపీ నాయకులు చానళ్లకు బ్రేకింగ్ పెట్టమని సమాచారం ఇచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా పేపర్ లీక్ అయి ఉంటే పోలీసులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలి కానీ బీజేపీ నాయకుడు ఆ పార్టీ అధ్యక్షునికి పంపించి ఆయన పేపర్ లీక్ అయిందంటూ మీడియా వాళ్లకు సమాచారం అందించి రాద్ధాంతం చేశారంటే దాని వెనుక ఉన్న కుట్రను అర్థం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేసిన నిందితుడు కూడా బిజెపి కార్యకర్తనే. ఇప్పుడు పదో తరగతి పేపర్ లీక్ పేరిట బీజేపీ నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు బీజేపీనాయకులు చేస్తున్న కుట్రకు ఇది నిదర్శనం అని ప్రజలు గమనించాలని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీజేపీ పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజ్ చేయడం సర్వసాధారణం కాబట్టి ఆ కుట్రలను తెలంగాణలో అమలు చేసి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతి పేపర్ లీకేజీ కుట్రలో ఉన్న ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత బలమైనది ఇలాంటి కుట్రదారులను వెంటనే అరెస్టు చేసి, మరోసారి ఇలాంటి ఆలోచన చేయాలంటేనే భయపడేలా చేస్తామని తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్రం ఆ విషయాన్ని పక్కన పెట్టి ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకుండా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తుందని వ్యాఖ్యానించారు. పేపర్ లీకేజ్ ద్వారా తెలంగాణకు అప్రతిష్ట తెచ్చేందుకు చేస్తున్న కుట్రలను ఆపాలని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం అవసరమైతే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని హితువు పలికారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాలు



బచ్చన్నపేట, ఏప్రిల్ 5, మనం న్యూస్ : రాజకీయ దురంధరుడు, పరిపాలన దక్షకుడు మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనదగిద్దామని ఎం ఆర్ పి ఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ అన్నారు. బుధవారం భారత మాజీ ఉప ప్రధానిగా, సమతా వాదిగా వ్యవసాయ శాఖ మంత్రి గా, కార్మిక శాఖ మంత్రిగా,రక్షణ శాఖ మంత్రిగా,రైల్వే శాఖ మంత్రి గా, 50 ఏండ్ల పార్లమెంటేరియన్ ఆయన చేసిన కషిని కొనియాడుతూ ఆయన 116వ జయంతి వేడుకలను, విగ్రహ ప్రతిష్టపన కమిటీ ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ మాల మహానాడు బచ్చన్నపేట మండలం సంయుక్త ఆధ్వర్యంలో విగ్రహ కమిటీ చైర్మన్ కంతిరి సత్తయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి ముందుగా బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పైస రాజశేఖర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజకీయ దురందరుడు, పరిపాలన దక్షకుడిగా ఈ దేశ పునర్ని ర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించిన మెన్నతమైన వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని, డా,, బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. భారత రాజ్యాంగ రచనలో హక్కులు చట్టరూపం దాల్చేలా పోరాటం చేసిన యోధుడు అని అన్నారు. మరియు అతిధులుగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాల బాల నర్సయ్య, ఎంఎస్‌పి జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ స్పూర్తితో మహాజనులందరిని ఏకం చేసి స్వతంత్ర రాజకీయ యుద్ధంతోటే బడుగుల భవితను మారు స్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట గ్రామ ఎంపిటిసి లు నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధ ఎల్లయ్య, సిపిఎం జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి, మహిళ నాయకురాలు బుర్ర బాలమణి, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు గంగారబోయిన ఉప్పలయ్యా, వైశ్య సంఘ నాయకులు పిన్న రమేష్ , కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ గౌస్, ఎంఎస్‌పి నాయకులు అల్వాల రాజు మాదిగ, ఎంఆర్ఎస్‌పి నాయకులు అల్వాల అనిల్ కుమార్ మాదిగ, తుర్కపల్లి శ్రీనివాస్, రాగిశెట్టి లక్ష్మణ్, విహెచ్‌పి ఎస్ నాయకులు కామిడి సిద్దారెడ్డి, అల్వాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**రాయపర్తిలో....**



భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ రాయపర్తి మండల కేంద్రము లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించి నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తోరూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళుల ర్పించినారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గబ్బెట పెద్ద బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల సీనియర్ నాయకులు సిరికొండ కష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ అయిత ఉప్పలయ్య, గుగులోతు యాకుబు నాయక్, మునవత్ వెంకట్ నాయక్ , యాకన్న , సారయ్య తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండలో....**



భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరిం చాడు జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశ పెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కే దక్కుతుందని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిది ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంక సంపత్ యాదవ్, మహమ్మద్ అంకుష్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, నల్ల సత్యనారాయణ, బొంత సారంగం, మాడిశెట్టి సతీష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రహమతుల్లా, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ యాదవ్, వల్లపు రమేష్, బాషబోయిన శ్రీధర్ యాదవ్, బండారి మురళి, యూత్ కాంగ్రెస్ నాయకులు సంసాని వంశీ తడక సుమన్ గౌడ్, మంద రాకేశ్, గణేష్, చింకు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

**గార్లలో....**



స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ మొట్ట మొదటి ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం గార్ల కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్ర పటానికి గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ మాలోత వెంకట్ లాల్ జాతీయ స్త్రీ శక్తి అవార్డ్ గ్రహీత సంశద్ బేగం లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం అంటరానితనం నిషేదం , జమీందారీ వ్యవస్థ రద్దు మీద అలుపెరగని పోరాటం చేశారని క్విట్ ఇండియా ఉద్యమంలో అత్యంత చురుకైన పాత్ర వహించి 1942 లో అరెస్ట్ అయ్యారని స్వాతంత్ర్య సిద్ధించాక దాదాపు 5 దశాబ్దాలు పార్లమెంట్ సభ్యులు గా అనేక సంస్కరణలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపనపల్లి సుందర్, బుక్యా హరీ, బయ్యా సురేష్, దికొండ రాము, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్‌లో....**



కుల వివక్ష ఒకవైపు , మరో వైపు అంటరానితనం అడుగడుగున వెంటబడిన అన్ని అవరోధాలు ఎదుర్కొని విద్య ద్వారానే వివేకవంతుడిగా ఉన్నత స్థానాన్ని అధిరోహించి అతి సాధారణ జీవనం గడిపిన మహోన్న తమైన వ్యక్తి డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ అని జడ్పి చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రం లోని పత్తి పాక రోడ్ లో ఉన్న ఐ.ఎం.ఏ హాల్ లో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ శశాంక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పాల్గొని 115వ డాక్టర్ బాబూ జగజ్జివన్ రాం జయంతిని పురస్క రించుకుని అతిధులు చిత్రపటానికి పూలమాల సమర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంత రం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించిన అనంతరం అతిధులు వక్తలు మాట్లాడారు ఈ ఎందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సమకాలీకులుగా స్వాతంత్రోద్యమంలో పాల్గొని సమన్యాయం కొరకు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. నిరుపేదలు బడుగు బలహీన వర్గాల అట్టడుగు ప్రజానీకం ఆర్థికంగా బలోపేతం కావాలని నిరంతరం తప్పించే వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని అదే బాటలో గౌరవ నీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళిత బందును ప్రవేశపెట్టి ఆత్మబంధు వయ్యారన్నారు. విద్యాపరంగా నాణ్యమైన భోజన వసతితో విద్యను అందించాలని బృహత్ సంకల్పంతో గురుకులాలు ప్రారంభించి అణగారిన జీవితాలలో వెలుగులు నింపారన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతిని పండుగల జరుపు కుంటున్నామంటే సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి అన్నారు పార్లమెంటు సభ్యునిగా కేంద్రమంత్రిగా ఉప ప్రధాని స్థాయికి ఎదగడమే కాకుండా ప్రభుత్వ సలహాదారునిగా పనిచేశారని తెలియజేశారు. అనగారిన వర్గాల పక్షాన పోరాడుతూ తనదైన ముద్ర కనిపించేలా కృషి చేశారన్నారు కార్మిక శాఖ మంత్రిగా ఆ శాఖ చైతన్యానికి కృషి చేశారని అదేవిధంగా రైల్వే శాఖ మంత్రిగా సుదూర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యాలు కల్పించి కోరిన వారికి అవకాశాలు కల్పిస్తూ గుర్తింపు పొందారున్నారు అదే మార్గంలో వారే ఆశయాల కనుగుణంగా పనిచేయాలన్నారు జిల్లాలో 305 మందికి దళిత బంధు వర్తించిందని తెలియజేశారు ముఖ్యమంత్రి దూరదృష్టి అట్టడుగు వర్గాల్లో వెలుగులు నింపిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్టడీ సర్కిల్ ఏర్పాటు కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపి ఉందన్నారు జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు కావలసినంత భూమి ఉందని తప్పనిసరిగా శాసనసభ్యులు సహకారంతో స్టడీ సర్కిల్ ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ హాస్టల్స్ 25 ఉండగా 100 వరకు పెంచుకోగలిగామన్నారు ప్రజాప్రతినిధులు సహకరించి నిరుపేదల కుటుంబాల పిల్లలు వసతి గృహాల్లో చేరే విధంగా కృషి చేయాలన్నారు పోస్ట్ ప్రి మెట్రిక్స్ స్కాలర్షిప్స్ 300 రూపాయల నుండి 900 రూపాయల వరకు పెంచుకోగలిగామన్నారు పోలీస్ శాఖలో సెలెక్ట్ అయిన 29 మంది పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు సివిల్స్ రైడ్స్ డే ను తప్పనిసరిగా 18 మండలాలలో ప్రతి మాసం చివరి తేదీలో క్రమం తప్పకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్ ఏర్పాటు కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు .మంత్రివర్యులు కూడా 10 లక్షలు మంజూరు చేశారన్నారు రెండు ఎకరాల స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు . అంబేద్కర్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు కుల సంఘాల నేతలు వసతి గృహాల నిర్వహణ కొరకు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అంతకుముందు రైల్వే స్టేషన్ వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సన్యాసయ్య ఎస్సీ కార్పొరేషన్ అధికారి బాలరాజు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఫరీద్ మార్నేని వెంకన్న కుల సంఘాల నాయకులు కిషన్ నాయక్ సోమరపు వీరస్వామి కొప్పుల రమేష్ గుగులోతు భీమనాయక్ దుడ్డేల రామ్మూర్తి చాగంటి రమేష్ కొండ్ర ఎల్లయ్య కామ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

**బాలసముద్రంలో...**




నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆద్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి పురస్కరించుకుని హన్మకొండ లోని శిశిగృహ, స్వధార్ ఆశ్రమంలో మహిళలకు, పిల్లలకు పండ్లు, స్నాక్స్ అందించడం జరిగింది, ఈ కార్యక్రమానిక్ ముఖ్య అతిథిగా నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సాయ్ రమేష్, ఎడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి సందర్శించి పిల్లల, మహిళల కేర్ అండ్ ప్రొటెక్షన్ అడిగి తెలిసికొని అనంతరం స్టాఫ్ కి, తలిదండ్రులకు వినియోగదారుల చట్టం, పౌష్టిక పోషకాహారం పై అవగాహన కల్పించారు. బాబు జగ్జీవన్ రామ్ ని స్పూర్తి గా తీసికొని వారి ఆశయాలను అనుసరించాలని, చట్టాల పట్ల అవగాహన ఉంటేనే చట్టాలను వినియోగించు కోగలుగుతారని, వారికి ఏ సమస్యలు ఉన్న తెలియజేయాలని తనుకు తోచిన మేర సహాయసహకారాలు అందిస్తామని అతిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి తోపాటు, నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సాయ్ రమేష్, అడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, జిల్లా చైర్మన్ దేవ సాంబమూర్తి, సెక్రటరీ కరుణా రాంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా

### బండి సంజయ్‌ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది



కాటారం రూరల్, ఏప్రిల్ 5, (మనం న్యూస్): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా కాటారం భాజపా నాయకులు ధర్నా చేయనున్న నేపథ్యంలో ముందస్తుగా కాటారం పోలీసులు భాజాపా నాయకులను బుధవారం అరెస్టు చేశారు. ఇండ్లకు వెళ్లి ఒక్కొక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసులు బండి సంజయ్ ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నాయకులు కొండ గొర్ల రాయమల్లు, బొంతల రవీందర్, జాడీ లక్ష్మణ్ అన్నారు. బండి సంజయ్ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనను బలవంతంగా అరెస్టు చేసి లాక్కొని వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు .

### ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవదాస్



కాటారం రూరల్, ఏప్రిల్ 5, ( మనం న్యూస్): ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా కాటారం మండల కేంద్రానికి చెందిన గంట దేవదాస్ నియమితులైనట్లు ఎస్సీ, ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంతెన సమ్మయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గంట దేవదాస్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన ఎస్సీ, ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంతెన సమ్మయ్యకు పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

### రుద్రారంలో అనుమానంతో భార్యను చంపిన భర్త



మల్హర్, ఏప్రిల్ 5, మన న్యూస్: అనుమానం పెను భూతమై అగ్ని సాక్షిగా తాళి కట్టిన భార్యను గొంతు నులిమి దారుణంగా హత్య చేసిన దారుణ సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. వివ రాల్లోకెలితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని రుద్రారం గ్రామంలో మూడెత్తుల రమేష్ తన భార్య లక్ష్మి (30)ని గొంతు నులిమి హత్య చేశా డు. కొయ్యూరు పోలీసులు, గ్రామ స్తుల కథనం ప్రకారం రమేష్ లక్ష్మి దంపతులకు గత కొంతకాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి. కాగా, కుటుంబ సభ్యులు మంగళవారం నాడు కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో రమేష్, లక్ష్మి ఘర్షణలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో దంపతులకు గ్రామ పెద్దలు, బంధువుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. బుధవారం తెల్లవారు జామున భార్య భర్తల మధ్య తీవ్ర గర్షణ జరిగి లక్ష్మిని భర్త రమేష్ గొంతు నమిలి హత్య చేసినట్లుగా తెలిపారు. సంఘటన స్థలానికి కాటారం సీఐ రంజిత్ రావు, కొయ్యూరు పోలీసులు చేరుకొని లక్ష్మి మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం మహదేవ్ పూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. లక్ష్మి హత్యకు భర్త రమేష్ అనుమానమే కారణమని మృతురాలి కుటుంబ సభ్యు లు ఆరోపిస్తున్నారు. లక్ష్మి కి ఇద్దరు పిల్లలు రామ్ చరణ్ (13), శ్రీనిధి (10) ఉన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మృతురాలి అన్న పుట్ట కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఏఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

### కోడలిపై అత్యాచారానికి ప్రయత్నించిన మామ

- కోడలి పై మామా అఘాయిత్యం, మామ అరెస్ట్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 5, మనం న్యూస్ : వంగర కాశీ కాలనీ లో సయ్యద్ యాకుబ్ వయస్సు 48 అతని కొడుకు, గోరి మియా దుభాయిలో ఉంటాడు ఇంటివద్ద మామ,యాకుబ్,అత్త, లాలీబీ, కోడలు ఉంటారు. అత్త.లాలీబీ ఊరికి పోయిన అదును చూసి బుధవారం రోజు సాయంత్రం కోడలు ఇంట్లో ఒంటరిగా ఉండగ,,మామ సయ్యద్ యాకుబ్, కోడలు ఉంటున్న ఇంట్లోకి వెళ్లి కోడలికి డబ్బులు ఇస్తాను నీ అప్పు కట్టుకో నా కోరిక తీర్చు అని కోడలి చెయ్యి పట్టుకొని బలత్కారం చేయ ప్రయ త్నించగా కోడలు మొత్తుకోగా చెంపపై చెయ్యితో కొట్టి పారి పోయినాడు అని కోడలు దరఖాస్తు ఇవ్వగా, ఎస్సై వెంకటేశ్వర్లు విచారణ జరిపి సయ్యద్ యాకుబ్ పై కేసు నమోదు చేసి సయ్యద్ యాకుబ్ ను అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు వంగర ఎస్ఐ పేర్కొన్నారు.

### జెండా ఏదైనా... కోరం గెలుపే మన అందరి అజెండా



గార్ల, ఏప్రిల్ 5 (మనం న్యూస్): జెండా ఏదైనా రాబోయే ఎన్నికలలో కోరం కనకయ్య గెలుపే మన అజెండాగా పెట్టుకొని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని డిసిసిబి డైరెక్టర్ తుళ్ళుఇరి బ్రహ్మయ్య అన్నారు.బుధవారం స్థానిక వర్తక సంఘం భవనం నందు ఏర్పాటు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కోరం కనకయ్య వర్గీయుల ముఖ్య నాయకుల సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య,డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రమ్మయ్య దిశా నిర్దేశం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రమ్మయ్య పసంగిస్తూ 1200 మంది అమరుల భలిధానాల త్యాగ ఫలి తంగా నాడు గద్దెనెక్కిన కెసీఆర్ నాటినుంచి నేటి వరకు కేవలం ఎనిమి దిన్నర సంవత్సరాల్లోనే రాబోవు ఎన్నికల్లో దేశంలో గల మిత్రపక్షాలకు ఎన్నికల కర్చు నాదే బాధ్యత ప్రకటించడంతోనే కల్వకుంట్ల కుటుంభం తెలంగాణాను ఏవిధంగా దోచుకుని,దాచుకున్నారో తేటతెల్లమైంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్కాం లు,స్కీమ్ లు, లీకేజీలతో బిజీగా ఉంటూ బంగారు తెలంగాణా నిర్మాణం ఎప్పుడో గాలికి వదిలేశార న్నారు.రాబోవు రోజుల్లో అభిమాన నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీ అందరి ఆమోగ్యం మేరకు చక్కని నిర్ణయం తీసుకోనున్నా రని, జెండాఅజెండా ఏదైనా సరే ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యుడిగా కోరం కనకయ్యని గెలిపించుకునే విధంగా ప్రతీ ఒక్కరూ తమకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యాక్రమంలో స్థానిక జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,మండల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులు

- కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం తప్పదు
- రాష్ట్ర మైనారిటీ మోర్చ కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్



గార్ల, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కెసిఆర్ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తునందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టులని కెసిఆర్ నియంత పాలనకు ప్రజలు తప్పక చరమగీతం పాడుతారని రాష్ట్ర మైనారిటీ మోర్చ కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ పేర్కొన్నారు. బుధవారంనాడు స్థానిక నెహ్రూ సెంటర్ లో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం విమల్ కుమార్ జైన్ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పిరికి పందా చర్యగా అభివర్ణించారు. బిఆర్ఎస్ ప్రభుత్వనికి,ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాజకీయంగా రోజులు దగ్గర పడ్డాయని, అవినీతిని,అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆయన అన్నారు.పదవ తరగతి పరీక్ష పేపర్లు లీకవుతున్న తరుణంలో వాటికి బాధ్యతగా సమాధానం చెప్పుకోలేక ప్రభుత్వ వైఫల్యం, అసమర్థత ప్రజలకు అర్థం కాకుండా ఉండేందుకే బండి సంజయ్ ని అకారణంగా అరెస్టు చేశారని ,వెంటనే బండి సంజయ్ ని బేషరత్తుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే బిజెపి నాయకులు అరెస్టులకు కూడా భయపడకుండా ఉధృతంగా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులను గార్ల పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జస్వంత్ ఠాగూర్, నాయకులు దేవా, రాము, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ అరెస్ట్ ఆప్రజాస్వామ్యం



నెక్కొండ, ఏప్రిల్ 5, మనం న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ అరెస్టు ఆప్రజాస్వామ్యమని నెక్కొండ బిజెపి నాయకులు గటిక అజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో పల్లె పల్లెనా ఉద్యమాలు చేపిస్తామని హెచ్చరించారు. లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీ విచారణపై ప్రజల దష్టి మరల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిజెపి అధ్యక్షులు సింగారపు సురేష్, అప్పలరావుపేట గ్రామ సర్పంచ్ వడ్డే రజితసురేష్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, దీక్షకుంట్ల మాజీ సర్పంచ్ పులి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ అంబాల రామ్ గోపాల్, బీజేపీ మండల అధ్యక్షులు కక్కెర్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, మాచర్ల రాజు, శ్రీరంగం శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

- డాక్టర్ స్వాతి




రాయపర్తి, ఏప్రిల్ 5, మనం న్యూస్: సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆశ కార్యకర్తలకి లింగ అందరిత హింసపై అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ ఉనికి కోసం అడా మగ ఇద్దరు అవసరమే అయినా మహిళలపై చాలా వివక్ష జరుగుతుంది అని అన్నారు మహిళలు అన్ని రంగాలలో పురుష లతో సమానంగా రానిస్తున్న లింగ బేధం కారణంతో వివక్ష గురుచేస్తున్నారని అన్నారు. సమాజంలో లింగ నిష్పాత సమానంగా లేక పోవడం మహిళలపై జరుగుతున్న హింస కు నిదర్శనం లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం అని, నేరం రుజువు అయితే 50 వేల జరిమానా తోపాటు సంవత్సరం వరకు కుటుం బ సభ్యులకు, పరీక్షలు చేసిన వారికీ, సహక రించిన వారికి శిక్ష పడుతుంది అని అన్నారు. ఆడపిల్లల అభివద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబ సభ్యులు ఇది గమనించక ఆడపిల్లలు భారం అని వారిని చదివిపించకుండా బాల్యంలోనే వివాహాలు చేస్తున్నారని అన్నారు.

సమాజంలో మహిళలపై ఆడపిల్లలపై జరుగుతున్న హింసాను ప్రతి ఆరోగ్య కార్యకర్త వ్యతిరేకించి బాధిత మహిళలకు అండగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శ్రీదేవి, లీగల్ కౌన్సిలర్ సఖి వన్ స్టాప్ సెంటర్ సేవల గురించి, గృహ హింస, 498 ఎ, భ్రూణ హత్యాల నివారణ చట్టం పై అవగాహనా కల్పించారు. ఈ కార్య క్రమంలో సర్వోదయ ప్రాజెక్ట్ మ్యానేజర్ కవిరాజ్, పిహెచ్ఎన్ ఎలిజబెత్, ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, సఖీ కేస్ వర్కర్ వీనీల, శ్రీలత, ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు కొయ్యూరులో హనుమాన్ జయంతి ఉత్సవాలు



మల్హర్, ఏప్రిల్ 05, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమాన్ ఆలయాన్ని ముస్తాబు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం, ఉదయం నుంచే అర్చనలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు కొయ్యూరు గ్రామస్తులతోపాటు, మండలంలోని హనుమాన్ భక్తులందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



బషీరాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బషీరా బాద్ మండలంలో పలు గ్రామాలలో బషీరాబాద్ మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బషీరాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ ప్రియాంక శ్రావణ్ ఆధ్వర్యంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ వైస్ ఎంపీపీ అన్నపూర్ణ బాబు జగ్జీవన్ రావు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ ఎంపీడీవో రమేష్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంలో ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ గొప్ప సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు తొలి ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి ఎంతో సేవ చేయడం జరిగిందని అన్నారు స్వతంత్ర పోరాటంలో క్రియాశీల పాత్ర పోషించి స్వతంత్రం అందించడంలో చాలా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ గ్రామ కార్యదర్శి జయకర్ పవన్ ఠాకూర్ అనంతయ్య సాయిలు గౌడ్ శ్రవణ్ కుమార్ రాజన్న ధన్సింగ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా మహనీయుల ఆశయాలకు కృషి చేద్దాం




వికారాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116 వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. విద్యాశాఖ మాత్యులు శ్రీమతి గౌరవ సబితా ఇంద్రారెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి' గారితో బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల సేవలను గుర్తిస్తూ... వారిని స్మరించుకుంటూ... అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా సమాజ సేవకు కృషి చేసిన మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అన్ని కులాల వారు, అన్ని మతాల వారు, కమిటీల సభ్యులుగా ఉండి ఘనంగా జరుపుకోవాలన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి గొప్ప సంస్కర్తగా, రాజకీయవేత్తగా, పిన్న వయసులోనే చట్టసభలలో స్థానం కల్పించుకుని, వివిధ శాఖలలో మంత్రిగా దేశ ఉప ప్రధానిగా తనదైన శైలిలో దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలకు కృషి చేయాలని, వికారాబాద్ జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆ మహనీయుని జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ రైస్ మిల్ గోదాం వరకు పర్మిషన్ రోడ్డు పనులు ప్రారంభించిన



బషీరాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్ బషీరాబాద్ మండలం సొసైటీ రైస్ మిల్ గోదాము వరకు రోడ్డు పనులు బుధవారం రోజు సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి పర్మిషన్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో సొసైటీ సంఘం ద్వారా రైస్ మిల్ గోదాం నిర్వహించడం జరుగుతుంది అక్కడి వరకు వెళ్లడానికి ఇందర్ చెడ్ వెళ్లే మార్గం మధ్యలో నుంచి పది లక్షల పర్మిషన్ రోడ్డు వెయడం జరుగుతుంది పేర్కొన్నారు ఈ పర్మిషన్ రోడ్డుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అడిగిన వెంటనే 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఇంకా మన మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు నాయక్ నరేష్ చౌవాన్ నర్సింలు రవీందర్ సింగ్ పవన్ ఠాకూర్ సాయిలు గౌడ్ దన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం వడ్ల నందు



వికారాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్: మాజీ ఉప ప్రధాని బాబు. జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాణికి దిక్సూచి చూపిన మహ నేత జగ్జీవన్ రామ్ అని అన్నారు.

# సీఎం కేసీఆర్‌ను.. రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ కుట్రలు

వికారాబాద్, ఏప్రిల్ 5, మనం ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రమేయంతోనే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసి అస్థిరపరిచేందుకే పేపర్ లీకేజీ కుట్ర పన్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు.రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్ ను నాశనం చేయడానికి, అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న కుట్ర కోణం తో అరాచకాలకు పాల్పడే వారెవరైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కుట్ర కోణంతోనే బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ హిందీ పేపర్ లీక్ వ్యవహారం ఉన్నదన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నుతున్న బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ను వెనకేసుకు రావాలా అని మంత్రి సబితా రెడ్డి ఈ సందర్భంగా ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ నుంచి పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వరకు కుట్ర కోణం దాగి ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలు చేయాలని దురుద్దేంతోనే ఈ కుట్రలు జరుగుతున్నా యన్నారు. కేంద్రంలోని బీజేపీ అగ్రనేతల పర్యవేక్షణలోనే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్



లీకేజీల కుట్రకు పాల్పడ్డారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు.బీజేపీ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఐదు లక్షల మంది విద్యా ర్థుల జీవితాలతో చెలగాటం అడుగుతారా అని సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా మండిప డ్డారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేసిన రాజశే ఖర్, పదో తరగతి పేపర్ లీకేజీలో పాత్ర ఉన్న ప్రశాంత్లకు బీజేపీ నాయకులతో సంబంధాలు ఉన్నాయన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పదో తరగతి పేపర్ బయటకు తీసుకొచ్చి వైరల్ చేసిన టీచర్ కూడా బీజేపీ అనుబంధ సంఘం సభ్యులు అని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకునేందుకు దుష్ప్రచారాలు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనుకునేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ,పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ,బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ , జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ గారు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిలలపై శిల్పాలు చెక్కినారు

**- కమ్మరి వృత్తే అంతరించింది**

దౌల్తాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలను నిలబెట్టేందుకు కృషిచేయాలి శిల్పులకు కూడా ఆదరణ పూర్తిగా లేదు. 'శిలలపై శిల్పాలు చెక్కినారు' అన్న పాటతో మాత్రమే మేము కన్పించే దశకు వచ్చాము అంటున్నారు వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని విశ్వకర్మ లు.కానీ మనది గొప్ప శిల్పకళ. ఈ కళ ఆధునికతకు అందగలిగితే అతి ఖరీదైన వృత్తిగా ఇది మారుతుంది. నాగరికతకు నాగలినిచ్చిన వాణ్ణి ఇప్పుడు నిలబెట్టాలి. కుటుంబవ్యవస్థకు ప్రతీకగా నిలిచి తాళిబొట్లను





అందించిన వాళ్ల కుటుంబాల పసుపు కొమ్ములు రాలిపోకుండా చూడాలి. ఆధునీకరించిన కుంపట్లు, కొలుములు రావాలి. ఈ విశ్వకర్మ కులస్తులు ఉత్పత్తులు చేసే ఆధునిక కాలజ్ఞాన మార్కెట్లుగా మారాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా ఈ విశ్వకర్మలు శిరసెత్తుకుని నిలవాలి. గంగలో కలిసిపోయిన గ్రామస్వరాజ్యానికి తెలం గాణ రాష్ట్రం తిరిగి ప్రాణం పోయాలని విశ్వకర్మలు కోరుకుంటున్నారు.వడ్రంగి పని దగ్గరకు వస్తే, నాగలితో దున్నే సంఖ్య తగ్గిపోయింది. ఎడ్ల బండ్లు మాయమవుతున్నాయి. నాగలి, మేడి, దంతె, కర్రు, బండిచక్రం, బండిఆకులు, ఇరుసులు వంటి పనిముట్లు చేయించే స్థితి క్రమంగా తగ్గిపోయింది వ్యవసాయానికి ట్రాక్టర్ సింబ ల్గా మారింది వరికోసే యంత్రాలు వచ్చాయి తెల్లవారుతుంటే కళకళలాడే వడ్రంగుల వాకిళ్లు.. పనులే లేక బిక్కమొకం వేసి మట్టిగొట్టుకునిపోయాయి. ఇంటినిర్మాణ పనులకు మాత్రమే వడ్రంగి వృత్తి మిగి లింది. దీంతో ఈ వృత్తి పనిలేక గ్రామం వదిలి పట్టణాలకు, నగరాలకు వలసలు పోయారు. ఈ వృత్తిని పూర్తిగా మిషనరీ పనిగా మార్చాలి. వడ్రంగి వృత్తికి ఆధునిక పరిజ్ఞానాన్ని అద్ది దాన్ని కాపాడాలి. ప్రపంచమార్కెట్ పోటీకి నిలిచేవిధంగా ఫర్నిచర్ను తయారుచేయగల నేర్పు ఈ వడ్రంగి వృత్తి వారికుంది. మరి వీరికి తక్షణం సాంకేతిక పరిజ్ఞానం కావాలి. వీరు తయారుచేసే వస్తువులే మొత్తం ప్రభుత్వ కార్యాలయాలు కొనే విధంగా చేయగలగాలి. శిల్పులకు కూడా పనిలేకుండా పోయింది. కమ్మరి వృత్తే అంతరించింది. కంచరివాళ్లే కనిపించటం లేదు. వీళ్లలో కంసాలిని కూడా కలుపుకుంటే వీళ్లను విశ్వకర్మలు అంటారు. తెలంగాణలో చేనేత కార్మికుల మాదిరిగా విశ్వకర్మకులస్తులు కూడా అత్యధికంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణ రాష్ట్రం అవతరించాక ఈ విశ్వకర్మలకు ఆశలు చిగురించాయి. గ్లోబల్ సంతల్లో ఫర్నిచర్కు దీటుగా వీళ్ల ఫర్నిచర్ తయారు చేసేందుకు శిక్షణాలయాలు రావాలి. ఉన్నతాధికారుల కార్యాలయాల దగ్గర్నుంచి స్కూల్ హెడ్మాస్టర్ల ఆఫీసుల వరకు ఈ వడ్రంగులు తయారుచేసే వస్తువులనే కొనాలన్న సంకల్పాన్ని కలుగజేస్తే బాగుంటుందని అంటున్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు సాగించాలి

**- కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

వికారాబాద్, ఏప్రిల్ 5, మనం ప్రతినిధి: మహనీయుల భావ జాలాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ వారి ఆశయాలను ముందుకు సాగించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లాలో , జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలంపల్లి చౌరస్తా నుండి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటంతో భారీ ర్యాలీని చేపట్టి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెఆర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వికారాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ బి, విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎస్. సుశీల్ కుమార్ గౌడ్, పురపాలక సంఘం చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రవేష్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మోముల స్వాతి లు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమందిమహనీయులు వారి జీవితాలను త్యాగం చేసి సమాజంలో మార్పు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరము ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ' ఇంట గెలిచి రచ్చ గెలవాలి ' అనే సామెతను గుర్తు చేస్తూ సమాజం మార్పు కోసం మన ఇంటి నుండే మొదలు పెట్టి మన నుండే సాధ్యం కావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చదువు వల్ల సమాజంలో మంచి గౌరవం దక్కుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి వైపున నడుస్తూనే తమ హక్కుల కోసం పోరాడుతూ సాధించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అరులైన వారికి వెళ్లే విధంగా అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సగం నెల జీతం విరాళం : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటు చేయాలన్న ఆకాంక్ష తీరడం లేదన్న విషయాన్ని తన దృష్టికి తీసుకుని రావడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. విగ్రహాన్ని దాతల సహాయ సహకారాలతో విరాళాల రూపంలో ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందని తెలుపుతూ తనవంతుగా నెల జీతం నుండి సగం విరాళంగా అందించినున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రకటించారు. అదేవిధంగా అంబేద్కర్ చుట్టూ ఐలాండ్ నిర్మాణ పనుల నిమిత్తం సిబిఎఫ్ నుండి రూ .5 లక్షలు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. వికారాబాద్ శాసన సభ్యులు డా. మెతుకు ఆనంద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటూ వారు చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. జయంతి కార్యక్రమాలకు అన్ని కులాలు, మతాల వారు పాల్గొనడం సంతోషదాయకమని, ఉత్సవాల కమిటీలో కూడా అన్ని కులాలు, మతాల వారికి చేసినట్లయితే వివక్ష లేని సమాజంగా ఉంటుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మానం కొరకు స్థలాలను పరిశీలించి చివరిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం కోసం తన వంతుగా రూ .1 లక్ష 116 రూపాయలను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే విగ్రహం పరిసరాలలో ఐలాండ్ సుందరీకరణకు రూ .5 లక్షల ఎమ్మెల్యే నిధులను కూడా మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ పటేల్ మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసిన మహనీయులను ఎప్పుడు స్మరించుకోవడం జరుగుతుందని అలాంటి వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఏప్రిల్ మాసంలో ఎంతోమంది మహనీయులు జన్మించారని ఈ మాసం పండుగ వాతావరణం కల్పించేలా చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వివక్ష గురైన వారు సంఘటితంగా ఉండి ప్రతిఘటించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని ఆయన సందర్భంగా తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా 1000 గురుకుల పాఠశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ ను జిల్లాగా ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దిశగా పయనించడం జరుగుతుందని అదేవిధంగా జిల్లాకు వైద్య కళాశాలను కూడ మంజూరు చేసుకోవడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపు జ్యోతిరావు పూలే విద్యాని ప్రతిష్టించేందుకు చర్యలు





తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, డి ఆర్ డి ఓ కృష్ణన్, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి, డిపిఓ తరుణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉత్సవాల కమిటీ అధ్యక్షులు జగదీష్, కార్యదర్శి నర్సింలుతో పాటు కమిటీ సలహాదారులు, కార్యవర్గ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

**మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్**

## దేశానికి దేవుడు ప్రసాదించిన అమూల్య రత్నం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

వికారాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్: భారతదేశంలో అణిచివేతకు గురైన ప్రజల తలరాతలు మార్చిన మహోన్నత నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గార్లతో కలిసి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్స్ చాంబర్ వైస్ చైర్ పర్సన్ మరియు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. భారతదేశానికి దేవుడు ప్రసాదించిన అమూల్య రత్నం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అన్నారు. నాటి పీడిత సమాజంలో అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన బాబు జగ్జీవన్ రామ్ గారు,దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారు.తన 75 ఏళ్ల జీవితంలో దాదాపు 50 ఏళ్లు రాజకీయాల్లో చేస్తూ ఎన్నో శాఖలకు మంత్రిగా పనిచేసి ప్రతి శాఖను ప్రక్షాళన చేసి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా అనేక ప్రణాళికలు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న చైర్ పర్సన్ మంత్రి సబిత ఇంద్రారెడ్డి గారితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్,జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు చందర్ నాయక్,అర్థ సుధాకర్ రెడ్డి,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జగదీష్,జనరల్ సెక్రెటరీ బి.నర్సింలు,ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థులు, ప్రజలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కోటపల్లి ఏప్రిల్ 5 (మనం) న్యూస్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని దళిత బహుజనుల ఆశాజ్యోతి 116 జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కోటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన నేతల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, ఉపసర్పంచ్ రియాజుద్దీన్ మాజీ మత్సశాఖ చైర్మన్ బందయ్య తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ కూడలి వద్ద గ్రామానికి చెందిన యువత ఆయన చిత్రపటానికి పూలమాల అయన సేవలను కొనియాడారు.

## అతివేగంతో వెళుతూ బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి

బషీరాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్ బషీరాబాద్ మండల లో మాసన్ పల్లి గ్రామ శివారులో ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర అతివేగంతో బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి సంఘటన ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు 11:30 నిమిషాలకు చావన్ విజయ్ కుమార్ తండ్రి తుకారం వయసు 43 సంవత్సరాలు కులము ఎస్టి వ్యవసాయ కూలి నివాసము షాదిపూర్ గ్రామం తాలుక చించోల్లి కర్ణాటక రాష్ట్రం అతని తన రెండవ చెల్లి భర్త ప్రేమ్ సింగ్ కొర్వీ చెడ్ గ్రామం నుండి బైకుపై నెంబర్ కే ఏ 32ఇ ఎక్స్ 4985 పై కందనెల్లి గ్రామం పెద్దేముల మండలంలో దించి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో మాసన్ పల్లి గ్రామ శివారిలో ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర అతివేగంగా బండి నడుపుతూ వచ్చి ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడగా తలకు రక్త గాయాలయి. చనిపోయాడని అతని భార్య చావాన్ సుమిత్ర బాయ్ ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



తిరుమలగిరి, ఏప్రిల్ 5, (మనం న్యూస్): మండలంలోని తాటిపాముల అనంతారం బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఇసుక నింపి ఉన్న మూడు ట్రాలను బుధవారం పట్టుకున్నామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎడ్లబండిపై ఇసుక తొలుతున్న వారిని కూడా స్టేషన్‌కు తీసువచ్చివారి హెచ్చరిక చేశామని తెలిపారు. బిక్కేరు వాగు నుండి అనుమతులు లేకుండా ఎవరు ఇసుకను అక్రమంగా తరలించిన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 5, (మనం న్యూస్): మండలంలోని చిమ్మిరాల గ్రామానికి చెందిన సోమయ్య కు లక్ష 25 వేల ఎల్ఓసి చెక్కును మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోసుకుంట ప్రభాకర్ రెడ్డి సోమయ్య కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి, ఆరుట్ల గణేష్, బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తల ముందస్తు అరెస్టులు



త్రిపురారం, ఏప్రిల్ 5, (మనం న్యూస్): బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ త్రిపురారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చెయ్యకుండా పోలీసులు అడ్డుకుని వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి, మండల కార్యదర్శి దామర సంతోష్, పెద్దదేవులపల్లి శక్తి కేంద్ర ఇన్చార్జి గండికోట గోపిచంద్,వెంకన్న , మరియు తదితరులను అరెస్ట్ చేయడం జరిగింది.

## బీఆర్‌టీయూ నూతన కమిటీ ఎన్నిక



హుజూర్‌నగర్, ఏప్రిల్ 5, మనం న్యూస్: మున్సిపల్ బీఆర్‌టీయూ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించగా కార్మికులందరూ కలిసి ఏకగ్రీవంగా తిరిగి పాత కమిటీనే తిరిగి కొనసాగించాలని తీర్మాణం చేశారు. గౌర వ అధ్యక్షులుగా పచ్చిపాల ఉపేందర్, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులుగా ఆకుల నర్సింహారావు, అధ్యక్షులుగా ఎండీ. లతీఫ్, ఉపాధ్యక్షులుగా తోటి చాముండేశ్వరి, కార్యదర్శిగా మెలిగే ముత్యాలు, సహాయకార్యదర్శిగా పిట్టల కోటేశ్వర్‌రావు, కోశాధికారిగా శీలం సైదులు, ముఖ్యసలహదారులుగా నిమ్మల మల్లేష్, రసీద్, పుట్ట శ్రీనివాస్, కామళ్ళ వెంకటేశ్వర్లు, పొనుగుటి శివకుమార్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## ప్రజాచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్, ఏప్రిల్ 5, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రజాచైతన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, బలహీన వర్గాలకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనన్నారు. కేంద్రప్రభుత్వం పాసిస్ట్ నియంతృత్వ విధానాలను నిరసిస్తూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈనెల 14వ తేది నుండి ప్రజాచైతన్య యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అద్యక్షులు జడ శ్రీనివాస్, మామిడి వెంకన్న, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, చిన్నగాని సైదులు, పశ్య వెంకట్‌రెడ్డి, జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







కోదాడ, ఏప్రిల్ 5 (మనం న్యూస్): స్వతంత్ర భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం కోదాడ పట్టణం లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనే మెయిన్ రోడ్డుపై ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి మాతంగి ప్రభాకర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారతీయ స్వాతంత్ర్య కార్యకర్త, బీహార్కు చెందిన రాజకీయ నాయకుడు.అతను 1935లో అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క స్థాపనలో కీలకపాత్ర పోషించాడు మరియు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అతను గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1946లో అతను జవహర్లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రి అయ్యాడు,కార్మిక మంత్రిగా భారతదేశం యొక్క మొదటి క్యాబినెట్ మరియు భారత రాజ్యాంగ సభలో సభ్యుడు కూడా అయ్యాడు,అక్కడ అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు.అతను భారత జాతీయ కాంగ్రెస్ (ఖాఇ) సభ్యునిగా తరువాతి 30 సంవత్సరాలు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడు అని తెలిపారు.భారతదేశంలో హరిత విప్లవానికి అతని సహకారం, భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించడం, అతను కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్న రెండు పదవీకాలాలలో, ముఖ్యంగా 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని అధిగమించడానికి అదనపు పోర్ట్ఫోలియోను కలిగి ఉండమని కోరినప్పుడు ఇప్పటికీ గుర్తుండిపోయింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యు రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి వెంకటేశ్వర్లు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి అమరబోయిన వెంకటరత్నం తెలంగాణ ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంక వీరేంద్రనాథ్ బిఏఎంసిఈఎఫ్ జిల్లా ఇన్చార్జ్ గంధం బుచ్చారావు కర్ల కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో....**

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిట్యాల పట్టణంలోని కనకదుర్గమ్మ గుడి వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన చిట్యాల పట్టణ మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాండూరు చంద్రం, కొసనం అశోక్, అమరోజు మదన్, ఉయ్యాల రమేష్, రాజు, బాకీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**గుండాలలో....**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం రోజున మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దళిత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపన కృషిచేసిన మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి షర్ఫుద్దీన్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దారా సైదులు కుంచాల అంజిరెడ్డి ఎంపిటిసి కోరని నరేష్ కునగళ్ల మల్లేష్ నత్తి కృష్ణ తూనం రమేష్ పొడిచేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

**బీబీనగర్‌లో....**

పీడిత, దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. భారతదేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు అనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం.. రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ల తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయన విద్యార్థి దశలోనే భావించేవారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మంచాల రవికుమార్, కోఆప్షన్ సభ్యుడు అక్బర్, నాయకులు ఆల్వ మోహన్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, బెజ్జం శ్రీనివాస్, జక్కి నగేష్, దేవరకొండ శ్రీనివాస్, మంచాల నరహరి, పెరుమాండ్ల అమరెందర్, పిట్టల శ్రీనివాస్, కాసుల రఘునందన్ గౌడ్, మోయిన్, పొట్ట నవీన్ కుమార్, ఎలుగుల నరెందర్, జమ్మిగారి జనార్దన్, బెండ ప్రవీణ్, మెల్లగురం పాండు, కట్ట బాలు, ఉప్పలయ్య, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....**



మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలంయలో ఏర్పాటు చేసిన మాజీ ఉపప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్‌కే. సైదాబీ, పంచాయితీ కార్యదర్శి భద్రయ్య, వార్డుసభ్యులు రాంరెడ్డి, శ్రీను, జానమ్మ, గ్రామపెద్దలు రాజ్‌మొహమ్మద్, సైదులు, సీతారాంరెడ్డి, అప్పాచారి, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమ్మర్ క్యాంప్ కరపత్రాల ఆవిష్కరణ



చిట్యాల, ఏప్రిల్ 5(మనం న్యూస్): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి మరియు ఉరుమడ్ల గ్రామాల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమ్మర్ క్యాంప్ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా హ్యాపీనెస్ ప్రోగ్రాం సుదర్శన క్రియ కార్యక్రమాలను సంస్థ వ్యవస్థాపకులు శ్రీ రవిశంకర్ గురూజీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కోఆరినేటర్ శ్రీనివాసరావు గురూజీ చే ఈ సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు తెలియజేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుందన్నారు. అదేవిధంగా దీనివల్ల మీరు యోగా యొక్క ప్రాచీన ఆచరణాలు, ధ్యానం, ఉఛ్వాస, నిశ్వాసలను చక్కగా పొందుతారని జీవితంలో ఆనందదాయకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సుదర్శన క్రియ చేయాలన్నారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారని, వ్యక్తిగత సంబంధాలను పెంపొందించుకొనుట, రక్తపోటు, మధుమేహం, ఉబ్బసం మొదలగు వాటిని అరికట్టవచ్చని, గుండె జబ్బులు, పక్షపాతం, మైగ్రెన్, సైసాటిస్, చర్మవ్యాధులు, గ్యాస్ ట్రిక్, ఎన్నో ఒత్తిడి వల్ల వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి గ్రామ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, పొట్లపల్లి నరసింహ గౌడ్, సిలువేరు సుగుణమ్మ, చంద్రయ్య, చిలువేరు నరసింహ, చేకూరి గణేష్, గుంటోజు నాగాచారి, ఉయ్యాల లింగస్వామి గౌడ్, పాకాల సత్యనారాయణ, పల్లపు వెంకటేష్, కృష్ణ, నరసింహ, లింగస్వామి, పవన్, తెల్సూరి నరసింహ, గుండెబోయిన నరసింహ, మర్రి హరీష్ రెడ్డి, పొట్లపల్లి చంద్రయ్య, వడ్డేపల్లి మురళి, మోర నాగేష్,పున్న విష్ణు, నీలకంఠం శ్రీను, నూతి విశ్వ తేజ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టుకు బీజేపీ నాయకుల నిరసన



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 5, (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం స్థానిక చౌరస్తాలో బిజెపి కార్యకర్తలతో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సురపల్లి శివాజీ, సుర్వి రాజు, ఉప్పల లింగస్వామి లు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిజాం రాజు లాగా, రజాకార్ల పాలన లాగా రాష్ట్రాన్ని ఏలుతున్నారని ప్రశ్నిస్తే ఎలాంటి నోటీసులు లేకుండా అక్రమ అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బండి సంజయ్ ను విడుదల చేయాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీ నారాయణ, దాసోజు వెంకటాచారి, గూడూరు ఇంద్రసేనారెడ్డి, కొర్ర నరేందర్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, వీరమల్ల జంగయ్య, ఏలే నరసింహ, మండల ఉపాధ్యక్షులు ఏనుగు బుచ్చిరెడ్డి, గొల్లూరి యాదగిరి, మండల కార్యదర్శి బండమీది కిరణ్, సుర్వి కుమార్, రాపర్తి ప్రదీప్, రాచకొండ గిరి, గొల్లూరి సాయి, ఉప్పల నాగరాజు, కొంశెట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండీఆర్ పాఠశాల నందు ఉచిత మెడికల్ క్యాంప్



హుజూర్ నగర్, ఏప్రిల్ 5, మనం న్యూస్: పట్టణంలోని ఎండీఆర్ పాఠశాల నందు యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని మెడికల్‌క్యాంపును డా. రాకేష్‌కుమార్, ఎండీఆర్ పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, హెచ్ఎం. నలబోలు భూపాల్‌రెడ్డిల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విలువ గల విద్యతో పాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం కాబట్టి ఈ కార్యక్రమం నిర్వహించామని, విద్యార్థుల స్టడీ, ఆరోగ్యం విషయంలో రాజీపడే సమస్యే లేదని, వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి 6నెలలకు ఒకసారి ఈ హెల్త్ క్యాంపు నిర్వహి స్తామని, ఎడ్యుకేషన్‌లో చాలా మార్పులు తీసుకొస్తామని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన డా. రాకేష్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తెలంగాణ హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వలసవాదుల కబంధహస్తాల్లో అభివృద్ధి నోచుకొని తుంగతుర్తి



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 5, (మనం న్యూస్): వలస వాదుల కబంధ హస్తాల్లో తుంగ తుర్తి నియోజక వర్గంలో అభివృద్ధికి నోచు కోలేదని పూలే, అంబేద్కర్ ఆశయ సాధన పోరాట సమితి అధ్యక్షులు ఈదురు వీరపాపయ్య, కార్యదర్శి బుడిగె మల్లేష్‌యాదవ్‌లు అన్నారు. ఈనెల 8న అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి గుడి దగ్గర మినిఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రవాళ్ల చేతుల్లో తెలంగాణ ఏరకంగా నలిగిపోయిందో గత 20 సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గ వలస పాలనలో ఆదే విధంగా నలిగిపోతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా యం.సి.పిఐ కేంద్ర కమిటి సభ్యులు వరికుప్పల వెంకన్న, మాజీ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేలు, అన్నెపర్తి జ్ఞానసుందర్, కడియం రామచంద్రయ్య, ఏపైరి సోమన్నతో పాటు మరికొంత మంది ముఖ్య అతిధిలుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసంఘం నాయకులు గుండెబోయిన ఆంజనేయులు, బుక్క రాజు తిరుపతి, దడిపెల్లి వెంకట్, పంది ధనుంజయ్, వెంకన్న, సుధీర్, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చలమల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 5, (మనం న్యూస్): మండలంలోని జనగాం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగూరు యాదయ్య అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి సమకూర్చిన వేల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబానికి అందజేసి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజ మల్ల యాదయ్య, మందుగుల బాలకృష్ణ, వంగూరి సత్తయ్య, జక్కడి చంద్రారెడ్డి, మినుగు గోపాల్, మైలారం రాములు, జక్కల శ్రీశైలం, అందే నరేష్, బైకని నరేందర్, చెక్క కిరణ్, నర్రి లింగస్వామి, బద్దుల పరుశురాం, స్వామి, నరేష్, శంకర్, శ్రీశైలం, నాగరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏను కలిసిన రజక సంఘం నాయకులు



తిరుమలగిరి, ఏప్రిల్ 5, (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో మోడ్రన్ ధోబి ఘాట్‌కు రెండు కోట్లు నిధులు మంజూరు చేసినందుకు గాను ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను రజక సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చాకలిఐలమ్మ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక చైర్మన్ ఆమనగంటి సైదులు మాట్లాడుతూ దోబీ ఘాటును అతి తొందరగా పూర్తి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో పులిమామిడి నాగరాజు, తిరుమలగిరి రజక యూత్ సంఘం అధ్యక్షుడు దామర నరేష్, ఉపాధ్యక్షులు ఆమనగంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మరిపెల్లి సైదులు, సహాయ కార్యదర్శి పులిమామిడి ఎల్లయ్య, కోశాధికారి పరిగెల ప్రవీణ్, ప్రచార కార్యదర్శి పులిమామిడి బిక్షం, సోమయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైదులు మృతికి పలువురి నివాళి



త్రిపురారం, ఏప్రిల్ 5,(మనం న్యూస్): త్రిపురారం మండలం రాగడప గ్రామానికి చెందిన రేల సైదులు మృతికి పలువురు నివాళులర్పించారు. మాటూరు గ్రామం వద్ద మంగళవారం జరిగిన టాక్టర్ ప్రమాదంలో సైదులు మృతిచెందాడు. సైదులు మృతదేహాన్ని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బహుమతుల నరేందర్, మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి వెంకటేశ్వర్లు గౌడ్, రేవురి కోటయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సైదులు, గ్రామ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

## బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా ధర్నా



గుండాల, ఏప్రిల్ 5, (మనం న్యూస్): బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ కు నిరసనగా బుధవారం రోజున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించినందుకే బండి సంజయ్ ని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. వెంటనే బండి సంజయ్ ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మదన్ మోహన్ రెడ్డి గంగాపురం రమేష్ విజయ్ రెడ్డి చేడే నాగన్న చంద్రశేఖర్ నాగరాజు మధుకర్ శేఖర్ రాజు శ్రీను కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగుల వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

### ఎంపిపి వినీత



చిగురుమామిడి, మార్చి 5 (మనంన్యూస్): అట్టడుగుల వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పీడిత, అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఎంపీడీవో నరసయ్య, నాయకులు బెజ్జంకి లక్ష్మణ్, ముక్కెర సదానందం, మాశం సదికుమార్, సర్వర్ పాషా, వేల్పుల లింగమూర్తి, బెజ్జంకి అశోక్, పెనుకుల సదానందం, కాశరాజు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రాల లీకేజి బిజెపి కుట్ర

### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్



హుజురాబాద్ టౌన్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): రాష్ట్రంలో పరీక్షా పత్రాల లీకేజి వ్యవహారం బిజెపి కుట్రపూరిత రాజకీయాల్లో భాగమేనని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆరోపించారు. పరీక్షా పత్రాల లీకేజికి పాల్పడుతూ ఆందోళనకర పరిస్థితులకు కారణమైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను విచారించి తక్షణమే జైలుకు పంపాలన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను అయోమయానికి గురిచేసేలా కుతంత్రాలు చేస్తున్న బిజెపి నీచ రాజకీయాలను ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న వాళ్ళందరినీ విచారణ చేసి జైలుకు పంపాలన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం అమాయకులైన విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. పేపర్ లీకుల పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించి తద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బిజెపి కుట్రలు పన్నిందని శ్రీనివాస్ ఆరోపించారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



కొత్తపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపప్రధానిగా విశిష్ఠ సేవలందించిన జగ్జీవన్‌రాం దేశానికి చేసిన సేవలు ఎంతో ప్రాముఖ్యమైనవన్నారు. ప్రత్యేకంగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికై తీవ్రంగా కృషి చేశారని చెప్పారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్నివిధాలా కృషి చేసిన మహానీయుడు జగ్జీవన్ రాం అని కొనియాడారు. నేటి యువత జగ్జీవన్‌రాం పరిపాలనా దక్షతను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

### బిజెపి నాయకుల అరెస్టు



శంకరపట్నం, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ శంకరపట్నం మండలం కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేయగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ దాసరపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు పెసర వీర అర్జున్, సుధగోని శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గౌరవేని శ్రీనివాస్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల జనరల్ సెక్రెటరీ రమణారెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, బొజ్జ సాయి ప్రకాష్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, శివరెడ్డి, అరవింద్, సాయి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

శంకరపట్నం, ఏప్రిల్ 5 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేంద్రంతో పాటు మండలంలోని పల్లె పల్లెన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంతో పాటు ఎంపీడీవో కార్యాలయం, కన్నాపూర్,కొత్తగట్టు, కల్వల, మొలంగూర్, తాడికల్, చింతగుట్ట, ఆముదాలపల్లి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించి, జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఉమ్మెత్తల సరోజన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేసిన కృషీవలుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమలలో తహసిల్దార్ గూడూరు శ్రీనివాస్ రావు, ఎంపీడీవో కాజా బషీరుద్దీన్, ఆర్ఐ లక్ష్మారెడ్డి, వైస్ ఎంపిపి పులి కోట రమేష్, సర్పంచులు కాటం వెంకటరమణారెడ్డి, కొండ్ర రాజయ్య, మొకిరాల కిషన్ రావు , దాసరపు భద్రయ్య, కీసర సుజాత సంపత్. బత్తుల మానస ,ఎంపీటీసీ లు మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, బొజ్జ కవిత కోటిలింగం, బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, కొత్తగట్టు దేవాలయ కమిటీ చైర్మన్ రాగి మలహలరావు, ఉమ్మెత్తల సతీష్, బండారి తిరుపతి, బొజ్జ రవి, మెరుగు శ్రీనివాస్ ,గొట్టి అర్జున్, సముద్రాల సంపత్, బొజ్జ సుధాకర్ , ఆరెపల్లి ఓదెలు,గరిగే ప్రభాకర్, మహేష్, మహేందర్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ఉస్మానియా మజీద్ ప్రాంతంలో విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి సూచించారు. సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు కుట్లు, అల్లికలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడడానికి మంచి అవకాశమని, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోన్న విజ్ఞాన్ సొసైటీని అభినందించారు. సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభివృద్ధి కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు కుట్లు అల్లికల్లో నిష్ణాతులను చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గణపతి, రాకేష్, అజీమ్ పాల్గొన్నారు.



## గొప్పనాయకుడు బాబు జగ్జీవన్‌రామ్



వీణవంక-ఏప్రిల్ 05 (మనం న్యూస్): స్వాతంత్రసమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ భరత జాతికి చేసిన సేవలు మరువలేనివని,వ్యవసాయమంత్రిగా హరితవిప్లవాన్ని దేశంలో ప్రవేశపెట్టి ఆహార కొరతను తీర్చిన మహనీయుడని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఘన్ముక్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాడిచెర్ల కొమురయ్య, కారోబారు శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



జమ్మికుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా జమ్మికుంట జడ్పీటిసి సభ్యులు శ్రీరామ్‌శ్యామ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధానిగా, దళిత సామాజిక వర్గాల కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ శాఖమంత్రిగా పనిచేసిన ఆయన భారతదేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన కేవలం చదువు మాత్రమే నిర్మూలిస్తుందని గట్టిగా వాదించిన వ్యక్తి జగ్జీవన్‌రాం అన్నారు. దేశ మొట్టమొదటికార్మిక శాఖ మంత్రిగా పనిచేసి కార్మికుల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్, పోడేటి అనిల్, గురుకుంట్ల శ్రీకాంత్, గజ్జల క్రాంతి, కుమార్, శ్రీరామ్ రోహిత్ ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నియోజకవర్గ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి వజ్జేపెల్లి శ్రీకాంత్, పట్టణ శాఖ అధ్యక్షుడు తిప్పారపు శ్రవణ్, నాయకులు దేశెట్టి శ్రీనివాస్, పొన్నం కృష్ణ, బద్దం ఎల్లారెడ్డి, కొత్తపల్లి ముత్తక్క, సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మణిదీప్, అంతటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పద్మజ సంతాన సాఫల్య కేంద్రాన్ని మూసివేయాలి

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్



కరీంనగర్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ వారికి సరైన చికిత్సనందించకుండా ఇబ్బందులకు గురి చేస్తోన్న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మజా సంతాన సాఫల్య కేంద్రాన్ని తక్షణమే మూసివేయించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఐవిఎఫ్ పరీక్షల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తూ సరైన చికిత్సనందించక పోవడంతో పలువురు తీవ్ర ఆవేదనకు గురవతున్నారన్నారు. ఉషశ్రీ, సురేష్ అనే దంపతులు బుధవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్దకు వెళ్లిన శేఖర్ వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉషశ్రీ, సురేష్ దంపతులకు ప్రెగ్నెన్సీ కన్ఫర్మ్ చేస్తామని నమ్మబలికిన ఆస్పత్రి నిర్వాహకులు మూడు లక్షల రూపాయలకు పైగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. వారు పరీక్షలు నిర్వహించి, చికిత్సనందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని, ఈ విషయాన్ని సంబంధిత డాక్టర్‌ను అడిగితే మరో టెస్టు కోసం 25 వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. దీంతో బాధితులు సదరు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టగా, దాన్ని కవరే జి చేయడానికి వెళ్లిన మీడియా సిబ్బందిని ఆస్పత్రి నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడ్డారని శేఖర్ ఆరోపించారు. మీడియా ప్రతినిధుల కెమెరాలు, సెల్ ఫోన్‌లను లాక్కునేందుకు యత్నించారని, హాస్పిటల్ నిర్వాహకులు వినయ్ భాస్కర్ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. తనతో పాటు మీడియా ప్రతినిధుల అంతు చూస్తానని బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఇలాంటి ఆస్పత్రుల పట్ల కఠినంగా వ్యవహరించాలని శేఖర్ డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించిన కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం 13వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లిన ఆయన వారికి శాలువాలు కప్పి, చెక్కులను అందించారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. ఆడబిడ్డలకు మేనమామగా పేదింటి బిడ్డల వివాహానికి లక్షా 116 రూపాయలు అందిస్తూ కెసిఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, శ్రీపతి నరేష్ గౌడ్, దేశిని రాధా సదానందం, గాజుల భాస్కర్, ఆర్ఐ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు



మెట్‌పల్లి, ఏప్రిల్ 05(మనం న్యూస్) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత ఉపప్రధాని గా ఉండి ఎన్నో సేవలందించారని అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం దేశానికే గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినపెల్లి చంద్రశేఖర్ రావు, కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పి భాస్కర్



జగిత్యాల,ఏప్రిల్05(మనం న్యూస్) : దివంగత మాజి ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జగిత్యాల పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని, ఆయన దేశానికి చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు అందరు క్రుషి చేయాలని ఎస్పీ కోరారు. ఏఆర్ అధనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది నివాలులర్పించారు.

## మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి రాష్ట్రానికి తీరని లోటు

మెట్‌పల్లి,ఏప్రిల్05(మనం న్యూస్) : మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మ్రుతి కోరుట్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికి తీరని లోటని పట్టణ ప్రజలు భావోద్వేగంతో అంటున్నారు. బుధవారం మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మరణ వార్త తెలవగానే పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలు భాధలో మునిగిపోయారు. ఆయన మ్రుతి పట్ల పలువురు పట్టణ వాసులు మాట్లాడుతూ చిన్న పిల్లవాని నుండి పండు ముసలి వరకు అందరిని పేరుతో పిలిచి వరసలతో మాట్లాడుతూ వారి సమస్యలు ఆయన సమస్యలుగా భావించే తత్వమే అధికారులతో గాని, డాక్టర్లతో గాని, నాయకులతో గాని మాట్లాడి పరిష్కరించేవాడని ఇలాంటి ఓ మంచి నాయకున్ని కోల్పోవడం భాధాకరమన్నారు. ఏలోకాన ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని భగవంతుని వేడుకున్నారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్‌కు నిరసనగా సీఎం దిష్టి బోమ్మ దహనం

మెట్‌పల్లి,ఏప్రిల్05(మనం న్యూస్) : బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ ను నిరసిస్తూ బుధవారం బిజేవైయం పట్టణ కార్యదర్శి కలిగోటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రీయ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఈసందర్భంగా కోరుట్ల నియోజవకవర్గ నాయకురాలు జేఎస్ సునీత వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజేపి చాప కింద నీరుల రాష్ట్ర మంత్రుల వ్యాపిస్తుందని ఓర్వలేకనే బిజేపి అధ్యక్షుని అరెస్ట్ చేయించారని అన్నారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. పదవ తరగతి పరిక్షలు నిర్వహించలేని చేతకాని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. ఈకార్యక్రమంలో బిజేవైయం మండల అధ్యక్షుడు పీసు రాజేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, చంద్రశేఖర్, వెంకట్, యాదగిరి బాబు, తిరుమల్, గుండవేని శేఖర్, యామ వినోద్, నిఖిల్, శివ, మంచాల శివ, గడ్డం సాయిరెడ్డి, శేఖర్, ప్రమోద్, మహేష్, శేషు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



వీణవంక-ఏప్రిల్ 05 (మనం న్యూస్) : రైతులు పండించిన వరి పంట చేతికివచ్చిందని, రాష్ట్రప్రభుత్వం వెంటనే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి.సాహెబ్‌హుస్సేన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 20శాతం మేరకు పొలాలు కోసి ధాన్యం ఆరబోసి ప్రభుత్వం ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులుఎదురు చూస్తున్నారని అన్నారు. 80శాతం మేరకు పొలాలు త్వరలో కోయనున్నారని రైతుల శ్రేయస్సును,వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని అన్నారు. గతంలో మాదిరిగా గన్నీసంచుల కొరతలేకుండా చూడాలని, ధాన్యం విక్రయించుకున్న రైతులకు వారికి నిర్ధేశించిన గడువులోగా డబ్బులు చెల్లించాలని, తేమ,తరుగు పేరుతో గతంలో క్వింటాల్ ఒక్కొంటికి అధికమొత్తంలో కోత విధించి రైతులను ఇబ్బందులకుగురి చేశారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం కాకుండా అక్రమ అరెస్టులు

• బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా. ఏ రాజ వర్ధన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 5, (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం కాకుండా కుట్రపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు తెరలేపిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లో తన ఇంట్లో కుట్టపూరితంగా,అక్రమంగా అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి ఎందుకు అరెస్టు చేస్తున్నారో కుటుంబ సభ్యులకు కూడా తెలుపకుండా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని బండి సంజయ్ ని రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయం లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తుండగా వనపర్తి పట్టణం, రూరల్, మరియు రేవల్లి స్టేషన్లకు స్టేషన్ల ఎస్ఐలు పెద్ద ఎత్తున కానిస్టేబుళ్లు బిజెపి జిల్లా కార్యాలయం నుండి బీజేపీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని, వనపర్తి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో బిజెపి నాయకులను అర్ధరాత్రి నుంచి అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని,తెలంగాణలో ఏ పరీక్ష జరిగిన లీకేజీలు కావడం సర్వసాధారణమైపోయిందని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాలు లీకేజీ మరవకముందే పదవ తరగతి పరీక్షల్లో తెలుగు మరియు హిందీ పేపర్ లీకేజీలు రాష్ట్ర ప్రజలు గమనించారని ప్రభుత్వ నిర్లక్ష్యంపై పోరాటం చేస్తున్న బండి సంజయ్ గొంతు నొక్కడానికి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ ని ఎందుకు అరెస్ట్ చేశారో డీజీపీని అడిగితే సమాధానం లేదని తెలుసుకోవడానికి వెళ్ళిన బిజెపి ఎమ్మెల్యేలు రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ లను దొంగలను అరెస్టు చేసిన విధంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తరలించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా బండి సంజయ్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు తో పాటు అరెస్టు చేసిన బిజెపి నాయకులందరిని రాష్ట్ర ప్రభుత్వం బే షరతుగా వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు డా.ఏ.రాజవర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ, సబిరెడ్డి వెంకట్రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు డి.నారాయణ,ఏ. రామన్ గౌడ్,ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి,ఏ.సీతారాములు,పి. విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి. పరశురాం, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, బచ్చు రాము,గోర్ల బాబూరావు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ , సుబ్రహ్మణ్యం,యువ మోర్చా నాయకులు కదిరే మధు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు ఓం ప్రకాష్ చారి, వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, మామిళ్ళపల్లి రాయన్న, పట్టణ నాయకులు గోవిందు, నందిమల్ల రవి,మహేష్, కంచె ,అంజి యాదయ్య తదితరులున్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



గుండాల, ఏప్రిల్ 5, (మనం న్యూస్): బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష పేపర్ల లీక్ లో బండి సంజయ్ పాత్ర ఉండడం సిగ్గుచేటని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతూ బిజెపి పార్టీ దిగజారుడు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి కత్తుల శ్రీనివాస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ధార సైదులు కుంచాల అంజిరెడ్డి కొలు కొండ రాములు మారబోయిన రాములు చిందం ప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 05 (మనం న్యూస్): బారతమొదటి ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు డా.ఏ. రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడు తూ బీహార్ రాష్ట్రం నుండి శాసనసభకు ఎన్ని కావడం ద్వారా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన డా.బాబు జగ్జీవన్ రామ్ గారు1946 జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో అతిపిన్న వయసులో మంత్రి బాధ్యతలు చేపట్టడం జరిగిందని, భారతదేశపు మొట మొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రి మరియు రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా ఎన్నికవ్వడం జరిగిందని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారు సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిందని నిర్ధారించా డని, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా దాదాపు 40 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి సమాజంలో అనగారిన, అంటరాని కులాల సమానత్వం కోసం అవిశ్రాంత పోరా టం చేసిన గొప్ప మహనీయుడు, స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ గారిని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా నాయకులు రామన్ గౌడ్, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.సీతారాములు, ద్వారపోగు నారాయణ, సుబ్రహ్మణ్యం, పెద్దిరాజు, బచ్చు రాము, విష్ణువర్ధన్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దాసరాజు ప్రవీణ్ ,సూగూరు రాము, రాయన్న, నందిమల్ల రవి, భూపతి గౌడ్, ఓం ప్రకాష్ చారి, జ్ఞానేశ్వర్ యాదవ్, అరవిందు, గోవిందు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నింటా తెలంగాణ పట్ల కేంద్రం వివక్షే

- అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటులోనూ మళ్ళీ అదే తంతు
- ప్రజలు గమనిస్తున్నారు...కేంద్రానికి బుద్ధి చెప్పడం ఖాయం
- తెలంగాణా అభివృద్ధిని అడ్డుకుంటోన్న కేంద్రం
- కేంద్రం తీరు పట్ల నామ అసహనం
- కేంద్రంపై టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మండిపాటు




ఖమ్మం, ఏప్రిల్ 5 (మనం బ్యూరో): అన్నింటా కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షతతో తెలంగాణా అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటోందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మండిపడ్డారు. అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు చూడడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. కొత్తగా దేశంలో అణు రియాక్టర్లు నెలకొల్పే విషయంలో కూడా కేంద్రం తెలంగాణ పట్ల మళ్ళీ కుట్ర పూరితంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని నామ అన్నారు. లోక్ సభలో అణు రియాక్టర్లు గురించి కేంద్రాన్ని వివరాలు కోరితే బుధవారం కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారని, అది చూసి ఆశ్చర్యపోయామని అన్నారు. దేశంలో ఎక్కడైనా కొత్తగా అణు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారా? అని ప్రశ్నించడంతో పాటు దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి వివరాలు కోరగా, కేంద్రం స్పందించి, వివరాలు ఇచ్చిందని నామ పేర్కొన్నారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేయబడుతున్న అణు విద్యుత్ దేశంలోని మొత్తం విద్యుత్ లో ఎంత శాతమని నామ ప్రశ్నించారు. పరమాణు వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తిని మరింతగా పెంచాలని కేంద్రం చూస్తుందా? అని ప్రశ్నించారు. కొత్త కేంద్రాలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు లిఖితపూర్వకంగా చెప్పిన కేంద్రం తెలంగాణ విషయంలో మళ్ళీ మొండిచేయి చూపించిందని నామ పేర్కొన్నారు. కొత్తగా గుజరాత్, కర్నాటక, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం తో పాటు పరిపాలన పరమైన ఆమోదం తెలిపి, ఆర్థిక వనరులు మంజూరు చేయడం కూడా జరిగిందని నామ పేర్కొన్నారు. ఆ రాష్ట్రాలన్నీ గుర్తున్న కేంద్రానికి తెలంగాణ ఎందుకు కనపడలేదని నామ ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న వాటి సామర్థ్యాన్ని 2031 నాటికి 6780 మెగావాట్ల నుంచి 22480 మెగావాట్లకు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పిన కేంద్రం తెలంగాణాను ఎందుకు విస్మరించిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాలను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూనే ఉన్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన కేంద్రం ఈ విధంగా వ్యత్యాసాలు చూపించడమేమిటని నామ పేర్కొన్నారు.కాగా 2021 -22లో అణు రియాక్టర్ల ద్వారా 47112 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేశాయని, ఇది దేశంలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ లో 3.15 శాతముంటుందని కేంద్రం వెల్లడించిందని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా ధర్నా



తిరుమలగిరి, ఏప్రిల్ 5, (మనం న్యూస్):బీజేపీ రాష్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అరెస్టుకు నిరసనగా తుంగ తుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆపార్టీ నియోజకవర్గ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామ చంద్రయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దొంగే దొంగ అన్నచందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడం కోసం లిక్కర్ దండా పేపర్ లీకుల దందాలు చేస్తూ ప్రశ్నించే గొంతుకలను అక్రమంగఅ అరెస్టు చేస్తు జైల్లోకి పంపించాలనే దురుద్దేశంతో అర్ధరాత్రి అక్రమంగా బండి సంజయ్ కుమార్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. బండి సంజయ్‌ను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నించిన జర్నలిస్టులు తిన్మార్ మల్లన్న, విఠలో పాటు ఎమ్మెల్యే రఘు నందన్‌రావులను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంగారు, మున్సిపాలిటి అధ్యక్షుడు మూల వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు దీన్ దయాల్, ఎం. యాదగిరి, సోమయ్య, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రమేష్, లింగయ్య, బిక్షం, సంతోష్, సోమిరెడ్డి, వీరన్న, వెంకన్న, సోమన్న, అశోక్, రవి, నాగరాజు, కుమార్, బాస్కర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో....**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు నేపద్యంలో జాజిరెడ్డిగూడెం మండల బీజేపీ నాయకులను ముందుస్తు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా నాయకులు కూర శంకర్, మండల ప్రధాన కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు, మారపాక రాములు, వేముల సత్తయ్య, తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్

• అధ్యక్షుడు సంఘటి ప్రసాద్



ఎల్బీనగర్, ఏప్రిల్ 5, (మనం న్యూస్): దేశంలోని సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత బాబు జగ్జీవన్ రామ్ అని కామన్ మ్యాన్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఫౌండర్ ప్రెసిడెంట్ సంఘటి ప్రసాద్ అన్నారు. బుధవారం జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆర్కె పురం లోని బాబు జగ్జీవన్ రావు భవనంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘటన ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రన్న, ఖలీల్, అశోక్ గౌడ్, శాంతిరాజ్, పుట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంస్మరణోద్యమ నేత నవభారత నిర్మాత డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్

• ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్




ఇల్లందు, ఏప్రిల్ 5 (మనం న్యూస్): ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నవభారత సమాజ నిర్మాత డాక్టర్ బాబు జగ్జీవన్ రాయి జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొని బాబు జగ్జీవన్ రాయి చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ కులరహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీనవర్గాల నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు జయంతి సందర్భంగా మహనీయుడికి నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, అధికార ప్రతినిధి కుట నాబ్, ఉపాధ్యక్షుడు ఎస్కే పాషా, కమిటీ, సూర్యనారాయణ, సనా రాజేష్, గిన్నారపు రాజేష్, గోపగాని రాజు, నూతన్కి వీరభద్రం, రాఘవరపు రాకేష్, భవాని, మహిళా కమిటీ కొకు సరిత, నారాయణమ్మ, మదర్ బీ ఇంద్రనగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## సీపీఎం కార్యకర్తను పరామర్శించిన తమ్మినేని

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): మండల పరిధిలోని తనగంపాడు గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త చెక్కల బాలరాజు కొద్దికాలం క్రితం విద్యుత్ షాక్ కు గురై ఖమ్మంలోని ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.బుధవారం బలరాజును హాస్పిటల్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం,బండి రమేష్,మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.బాలరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బాలరాజు ను పరామర్శించిన వారిలో నాయకులు చెక్కల నాగులు,షేక్ జానీ,ఉద్దండు సాహెబ్, కృష్ణ,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాలు



ఏన్కూరు, ఏప్రిల్ 5 (మనం న్యూస్): మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ మాట్లాడుతూ.. జగ్జీవన్ రావు చేసిన సేవలను కొనియాడారు. వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు జయంతి వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, పార్టీ ఉపాధ్యక్షులు పూర్ణకంటి మైసారావు, సర్పంచులు భుక్యా కాంతి బాలాజి, బాణోత్ క్రిష్ణప్రియ శ్రీకాంత్, గుగులోత్ ప్రసాద్, గ్రామ శాఖలు భూక్యా రామా, కడియాల సుధాకర్, మైనారిటీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, మండల నాయకులు భూక్యా చందులాల్ నాయక్, కట్టా సత్యనారాయణ, వినోద్ కుమార్, ధర్మా నాయక్, వెంకటప్పయ్య, సెబాస్టియన్, దావీదు, బట్టు హనుమంత రెడ్డి, తడికమళ్ళ సాయి, వెంకటేష్, దుంపల వినోద్ పాల్గొన్నారు.

**బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం:**

బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు భానోత్ సురేష్ మాట్లాడుతూ బండి సంజయ్ తన అనుచరులతో పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ చేయించి విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాలు లీక్ చేయించి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని.. బండి సంజయ్ ను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



**తిరుమలగిరిలో....**

తిరుమలగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాజు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మున్సిపాలిటి కార్యాల యంలో జయంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపాలిటి వైస్ ఛైర్మన్ ఎన్. రఘునందన్‌రెడ్డి, కౌన్సలర్లు సరిత, అనసూయ, ఎంపీడీవో కార్యాలయ, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

**తుంగతుర్తిలో.....**

భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగ్లులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కన్జ్యూమర్‌సెల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తడకమళ్ల రవికుమార్ మాట్లాడుతూ మహనీయుల త్యాగులు నేతితరం యువకులు స్పూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గునిగంటి సంతోష్, రవికుమార్, వంశీ, శ్రీనివాస్, శ్రీను, బాస్కర్, సాయికిరణ్, వెంకన్న, శ్రీకాంత్, వెంకటేష్, మల్లిఖార్జున్, సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**నడిగూడెంలో....**

కార్మికలోక పక్షపాతి బాబూ జగ్జీవన్‌రామ్ అని నడిగూడెం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులిర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోదుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. ఈకార్యక్రమంలో మనం పత్రిక రిపోర్టర్ సుదీర్, క్రాంతికుమార్, లింగయ్య, సందీప్, రఫీ, ప్రభాకర్‌చారి, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్‌లో....**

దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. పెన్‌పహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో బాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





అన్ని వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్పవ్యక్తన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఏపీఓ నకిరేకంటి రవి, ఎంపీఓ జానయ్య, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, రాదాకృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో.....**

నాగారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్న ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, ఎంపీడీవో గాలి శోభారాణి, ఎంపీవో దార శ్రీనివాస్, ఏపీవో రవి, సూపరిటెండెంట్ ముత్తయ్య, ఈటీ ముక్కంటి కార్యాలయ సిబ్బంది అక్తర్, జానీ, వెంకన్న, రామ్‌నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో.....**

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నర్సింహారాజు, ఏపీవో ఉపేందర్, టీఏ యాదమ్మ, కంప్యూటర్ ఆపరేటర్లు సుదీర్‌రెడ్డి, సంతోష, రేణుక,



కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్‌లో....**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్116 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశ తొలి ఉప ప్రధానిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ ప్రజల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వమే ప్రతిష్టాత్మకంగా తీసుకొని జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణంగా ఉందని దళితులు తెలిపారు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు కమలాని ఎవరు ఏరియా ఆసుపత్రి డాక్టర్ చక్రవర్తి డాక్టర్ సంకీర్తన డ్రైవర్ కాశయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సీపీఆర్ చేసే కార్యక్రమాన్ని కూడా నేర్పడం జరిగింది.



## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన మానవతారాయ్



సత్తుపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా సత్తుపల్లి గుడిపాడు రోడ్డులోని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ తన క్యాంప్ కార్యాలయం లో బుధవారం ఉదయం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు,పసల ఏడుకొండలు,బచ్చు వెంకటేశ్వరరావు,జెఏసి ఛైర్మన్ ఉమామహేశ్వరా చారి,కొమ్మెపల్లి ఖలీల్,కొమ్మెపల్లి బాజీ, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు,డొక్క లచ్చయ్య,రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



భద్రాచలం, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పువ్వాడ నాగేశ్వరరావును పరామర్శించిన జిల్లా రైతుబంధు అధ్యక్షులు



దమ్మపేట, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : హైదరాబాద్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు, దమ్మపేట సొసైటీ ఛైర్మన్ రావు జోగేశ్వర రావు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తండ్రి నాగేశ్వరరావును బుధవారం పరామర్శించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంఛార్జి భాను ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలో జరుతున్న పరిణామాలపై రెండు గంటల పాటు చర్చలు జరిపడం జరిగినది. అదేవిధంగా రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వరరెడ్డిని కలిసి 10 ఏకరముల పైన ఉన్నటువంటి రైతులకు రైతు బంధు లబ్ది పొందలేదని ఇట్టి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుల రాజేశ్వర్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అందరికీ ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ సమస్యను కూడా త్వరగా పరిష్కరిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మా కమిటీ చైర్మన్ కేవీ పోతినేని శ్రీరామ వెంకట్రావు ములకలపల్లి సొసైటీ చైర్మన్ నడిపల్లి నవీన్ కుకులకుంట రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



దమ్మపేట, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రను ఈ నెల 14 నుండి మే 14 వరకు జిల్లా వ్యాప్తంగా బిజెపి కా పుట్టావో దేశకా బచావో అనే నినాదంతో ప్రజలను చైతన్య పరచాలని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఈ నెల రోజులు ఇంటింటికి సిపిఐ ప్రజా చైతన్య యాత్రలను విజయవంతం చేయాలని ఈనెల 14న చర్లలో మొదలై అన్ని మండలాలను కలుపుకుంటూ 18 వ తారీకు దమ్మపేట చేరుకుంటుందని 18వ తారీఖున సాయంత్రం ఐదు గంటలకు దమ్మపేట బాలాజీ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలకు వివరంగా తెలియపరచాలని ప్రచార జాతాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగేళముడి. శివకృష్ణ. మండల సహాయ కార్యదర్శి సుంకు పాక ధర్మ. కుక్కలకుంట సత్యనారాయణ బుడుపుల శ్రీను దొంగ లక్ష్మీనారాయణ రాపోలు శ్రీవన్నారాయణ ఎస్.కె జాన్ బి తుపాకుల శాంతి పదం విజయలక్ష్మి గాజుబోయిన కృష్ణవేణి నక్క నాగమణి ఈశ్వరి వీరలక్ష్మి పాల్గొన్నారు

## ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



సత్తుపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే ఉద్దేశ్యంతో బీజేపీ క్షుద్ర రాజకీయ క్రీడకు తెరలేపుతు ప్రశ్నాపత్రాల లీకేజీలో అడ్డంగా దొరికి అరెస్టయి, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మనస్థాపానికి గురి చేస్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని, అరాచకాలను ఖండిస్తూ, చర్యలను ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు సత్తుపల్లిలోని అంబేద్కర్ సెంటర్లో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మోనార్క్ రఫీ, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, గుండా రఘు, మేకల నరసింహారావు భవాని, కంటి అప్పారావు నాగలక్ష్మి , క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కృష్ణ , సత్తుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషిచేసిన సంఘసంస్కర్త నిబద్ధత నిశ్చలత దళిత జనోద్ధారకుడు స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగినది.. అనంతరం స్వర్గీయ జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అణగారినవర్గాల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవయోధుడు స్వర్గీయ జగ్జీవన్ రామ్. అని సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరపాటి సాల్మన్ రాజు, శివ వేణు గోళ్ళ అప్పారావు పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలో దళిత వర్గం నుంచి వచ్చిన ఽస్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు,సంఘసంస్కర్త,గొప్ప రాజకీయవేత్త అని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లో 40 సంవంత్సరాలపాటు వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా వ్యవహరించి, ఏఐసీసీ అధ్యక్షులు గా, భారత ఉపప్రధాని గా అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన గొప్ప దార్శనిక వ్యక్తి అని,మనం అందరం వారి ఆచరణాలను పాటిస్తూ వారు చూపిన బాటలో పాయంచడమే వారి జయంతి సందర్భంగా మనం వారికిచ్చే ఘననివాళులని అన్నారు. స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వంలో భాగంగా 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన అల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహిచారన్నారు,వారు అనేక పదవులు నిర్వహించి పదవికి వన్నె తెచ్చారన్నార రని పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో శివా వేణు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొరపాటి సాల్మన్ రాజ్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గోళ్ళ అప్పారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అలావత్ వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, దేవుళ్ళ పెద్దిరాజు మాజీ కౌన్సిలర్, కనపర్తి కుమారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, తాళ్ల అర్జున్ రావు, రంగు ఆదిశేషగిరిరావు, గొర్ల రామ్మోహన్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ఈ. శ్రీనివాసరావు, మెచ్చ రామకృష్ణ, వెలిశాలి వెంకటాచారి, పి ప్రసాద్. మొదలగు వారు పాల్గొనినారు.

# అక్రమ అరెస్టును ఖండించిన బీజేపీ నాయకులు

### నిరసన కార్యక్రమం చేపట్టిన బీజేపీ పట్టణ అధ్యక్షులు రమేష్



మణుగూరు, ఏప్రిల్ 5 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా మణుగూరు పట్టణ శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా మణుగూరు పోలీసు శాఖ బిజెపి నాయకుల ఇంటి ఇంటికి వచ్చి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది పదవ తరగతి పరీక్ష పత్రాల లీకేజీ పై తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా పరీక్షా పత్రాలు లీకేజ్ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలని అక్రమంగా అరెస్టు చేసిన బండి సంజయ్ ని విడుదల చేయాలని ఈ రాష్ట్రంలో మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపు చూసి ఓర్వలేని కేసీఆర్ ప్రభుత్వం బండి సంజయ్ గారిపై నిందలు వేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాము రేపటి రోజున విద్యార్థులందరూ కూడా భారతీయ జనతా పార్టీ వైపు వెళ్తారని భయంతో టిఆర్ఎస్ ప్రభుత్వమే పేపర్ లీకూ చేయించి బిజెపిపై నింద వేయడం దుశ్చర్యగా భావిస్తున్నాము రాష్ట్ర విద్యాశాఖ అనేది రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే వ్యవస్థ వారిని నియంత్రించలేని ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం తప్పును నిలదీసిన వారిపై నిందలు వేయడం మానుకోవాలని అదేవిధంగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు గతంలో ప్రభుత్వ టీచర్గా పనిచేసిన అనుభవం ఉండి కూడా పబ్లిక్ పరీక్ష పత్రాల లీకేజీకే బండి సంజయ్ కి ఆపాదించడం హాస్యాస్పదం ఎమ్మెల్యే రేగా కాంతారావు కి తెలియదా విద్యాశాఖ ఎవరి ఆధీనంలో ఉంటుందో తెలియని వ్యక్తి ఈ నియోజకవర్గాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్తారు ఇలాంటి వ్యక్తినా మనం ఎమ్మెల్యేగా ఎన్నుకున్నది అని నియోజకవర్గ ప్రజలు సిగ్గుపడుతున్నారు కాంతారావు ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు చేస్తే బాగుంటుందని అదేవిధంగా బండి సంజయ్ ని విమర్శించే స్థాయి మీది కాదని గుర్తుంచుకోవాలని భారతీయ జనతా పార్టీ తెలియజేయడం జరిగింది అదేవిధంగా మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ కూడలి నందు బండి సంజయ్ గారి దిష్టిబొమ్మ దహనం చేయగా పోలీసు వారు కనీసం టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం చేయలేదని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులపై ఏ విధమైన ఒత్తిడి చేస్తున్నారు ప్రజలు గమనిస్తున్నారని తెలియజేయడం జరిగింది బండి సంజయ్ గారి దిష్టిబొమ్మ దహనం చేసిన ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ శాఖ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మణుగూరు పట్టణ మండల అధ్యక్షులు లింగంపల్లి రమేష్. కుంజా రామకృష్ణ. నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీందర్ నాథ్. పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట నారాయణమూర్తి. నాగ శేషు .పల్లపు కిషోర్. కొండి ప్రభాకర్. కోండ్రు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ

## సిఎం కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



భద్రాచలం, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బిజెపి నాయకులు సిఎం కెసిఆర్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా చెరుకూరి సతీష్ కుమార్ ఎంపీపీ, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం తాను చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షాన్ని అణిచివేయడానికి, ప్రశ్నించే గొంతుకను నొక్కాడానికి, అప్రజాస్వామ్యంగా అర్ధరాత్రి అక్రమంగా పార్లమెంటు సభ్యుడు,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని అరెస్టు చేయడం దారుణం అన్నారు, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రజలూ అంతా గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిడదవోలు నాగబాబు, ఓబీసీ జిల్లా మోర్చా కార్యదర్శి కేశవ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు సుధాకర్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు క్రాంతి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు పెరం ఉపేంద్ర, శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



సత్తుపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : సత్తుపల్లిలో బీజేఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సర్వీసు సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు సింగపోగు పుల్లారావు అధ్యక్షత నిర్వహించిన సమావేశం పలువురు ముఖ్యమైన వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుండి ఎదుర్కొ న్నటువంటి వివక్షతను వివరించారు,స్వతంత్ర సమరయోధులుగా చేసిన పోరాటాలను, సంఘ్ సంస్కర్త గా చేసిన సేవలను, రాజకీయ నాయకులుగా జగ్జీవన్ రామ్ పోరాటాలను విడమర్చి చెప్పారు వారి అడుగుజాడలలో భావి భారత పౌరులు పయనించాలని కొని యాడారు. . ఈ కార్యక్రమంలో బిజేఆర్ కమిటీ గౌరవ అధ్యక్షులు తాటికొండ పురుషోత్తం ట్రెజరర్ ఇనుపనూరి నాగేశ్వరరావు, కార్యద ర్శులు బుచ్చయ్య నూతక్కి నవ కుమార్, కిన్నెర వెంకటేశ్వరరావు, కోటమర్తి వెంకటేశ్వరరావు, వింజమూరు ప్రభాకర్, కోలికపోగు శ్రీనివాసరావు , రత్న సుశీల రాణి ,పార్వతి మనోహర్, ఇడుపులపా టి వెంకటేశ్వర రావు, ఐ శ్రీను, నల్లంటే నరసయ్య, గర్నపూడి వెంకటేశ్వరరావు, టీఎన్జీవో డివిజన్ నాయకులు విజయ ప్రకాష్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , జిల్లా గ్రంధాలయ అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వర రావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు , మున్సిపాలిటీ కౌన్సిలర్ రఘు , అద్దంకి అనిల్, నడ్డి ఆనందరావు, మేకల భవాని, సిపిఎం పార్టీ పాండు, సిపిఐ పార్టీ యోబు .పి పి మహేంద్ర, బీజేఆర్ కమిటీ అడ్వైజర్ ఆడమ్స్ , ఇనుపనూరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకుల రామారావు, ఎమ్మార్పీఎస్ , కె.వి.పి.ఎస్ ,బీయస్ పీ ,నాయకులు బీసీ నాయకులు చిత్తలూరు ప్రసాద్ పలు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

## ముమ్మరంగా సీపీఐ శాఖ సమావేశాలు



ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు, ఆరెకోడు తండా, కాచిరాజు గూడెం, ఏదులాపురం, తీర్థాల, గుండాల తండా గ్రామాల్లో బుధవారం సిపిఐ శాఖ సమావేశాలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... బిజెపి నానాటికి మానవాళికి పెను ప్రమాదకరంగా పరిణమిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని దుయ్యబట్టారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. మానవాళికి ప్రమాదకరమైన బిజెపి మనువాద సిద్ధాంతాన్ని పల్లెల్లో ప్రజలకు తెలుపుతూ చైతన్య పరచాలన్నారు. వందేళ్ల చరిత్రలో కమ్యూనిస్టులు అధికారంలో లేకున్నప్పటికీ ప్రజల గుండెల్లో మాత్రం నిలిచి ఉన్నారన్నారు. కష్టం వస్తే కనిపించేది నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన అండగా నిలిచింది నిలువనుంది ఎర్ర జెండానే అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, పగిల వీరభద్రం , చెరుకుపల్లి భాస్కరరావు మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీ ఆరెంపుల సైదులు, ఎంపిటీసీ రామ్మూర్తి, మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, ఏలూరు భాస్కర్, బండి జనార్ధన్, రామిడి రమేష్, వెన్నం భాస్కరరావు, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, మేళ్లచెరువు వీరబాబు, యువజన సంగం సభ్యులు ఏలూరి కిరణ్, బానోత్ శివ ,రమేష్, దీప్చంద్, పవన్, గణేష్, భూక్యా గణేష్ తదితరులు ఉన్నారు

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య



కారేపల్లి రూరల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పేరుపల్లిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుమారుడు రవి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... పేరుపల్లి గ్రామానికి చెందిన బూడిద దానయ్య (65)కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఫించన్ డబ్బులు తీసుకుని అతిగా మద్యం సేవించి ఇంటి వచ్చిన క్రమంలో భార్య మందలించింది. యధావిధిగా రాత్రి బోజనం చేసి పడుకున్నాడు. ఉదయం భార్య వీరలక్ష్మి చూసేసరికి క్షణికావేశంలొ మద్యం మత్తులొ ఉరివేసుకున్నాడని ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులు సమాచారం అందించడంతొ సంఘటా స్థలానికి చేరకున్న పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఇల్లందు వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేవీపీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి



ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : మండలంలోని నాయుడుపేట వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు 110 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు.జగ్జీవన్ రావు బీహార్ రాష్ట్రంలో చాంద్వా గ్రామంలో పుట్టి మెట్రిక్ స్కాలర్షిప్ తో చదువుకొని గొప్ప ఉన్నత స్థాయిలోకి వెళ్లిన మహనీయుడని తెలిపారు.స్వతంత్ర పోరాట ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించి,స్వాతంత్ర్య అనంతరం భారతదేశ ఉప ప్రధానిగా కొనసాగారని నెహ్రూ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి దళిత,బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక హక్కులు తీసుకురావడానికి,కుల వివక్ష నిర్మూలనకు కృషిచేసిన మహానయుడని అన్నారు.కార్యక్రమంలో కెవిపిఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కుక్కల సైదులు,మెఫీ వికలాంగుల మానసిక వికలాంగుల సంస్థ చైర్మన్ నల్లగట్టు నాగేశ్వరరావు,కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆరెంపుల ఉప్పలయ్య,ఏపూరి వరకుమార్,నందిగామ కృష్ణ,నూకల బాలరాజు, మునగాల నాగయ్య,కస్తాల అంతోని,ఉపేందర్,కిషోర్,నూకల నరసింహారావు ,నందిపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోడెం వీరయ్య పుట్టుకే కాంగ్రెస్ పార్టీకి అంకితం

### - పార్టీలు మారుకుంటూ వచ్చిన వారు కూడా సేవ్ కాంగ్రెస్ అంటూ ప్రెస్ మీట్‌లు విడ్డురంగా వుంది

### - మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్



మణుగూరు, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు వీరన్న పై అబండలు మోపుతున్న సేవ్ కాంగ్రెస్ జిల్లా నాయకులం అనే వ్యక్తులందరు 2018 ముందు ఎక్కడ ఉన్నారు.ఇతర పార్టీలలో సస్పెండ్ చేస్తే మహా సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీ లకి వచ్చి కాంగ్రెస్ పార్టీని విచ్చిన్నం చేస్తున్నారు.ప్రెస్ మీట్ పెట్టిన డాక్టర్ శంకర్ నాయక్,గురిజాల గోపి ఎన్ని పార్టీలు మారిండు..అసలు మీరు ప్రస్థావించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క ఏ పార్టీ నుండి వచ్చింది. పుట్టిన అప్పటినుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వీరయ్య ని విమర్శించడం మీకు చిల్లరగా, సిగ్గుగా అనిపించడం లేదా మీ లెక్క చిల్లర రాజకీయాలు పోదేం వీరయ్య చేయాలి అనుకుంటే ఈ దరి దాపుల్లో మీరు చెప్పుకునే హోదా, పేరు మీకు ఉండేదా పోదేం వీరయ్య పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఇక్కడికి వచ్చారు తప్ప ఏనాడూ కూడా ఈ జిల్లాలో తిరిగిన వ్యక్తి కాదు. సొంత ఇల్లు లేకపోయినా ఎమ్మెల్యే జీతం మీద బ్రతికే వ్యక్తి పోదేం వీరయ్య.ప్రజా సేవ కోసమే ఆయన జీవితం అంకితం మీ అందరికి నీతి నిజాయితీ ఉంటే..మీ పదవి లెటర్ ప్యాడ్ లు పీసీసీ ఇచ్చినారా..?డీసీసీ ఇచ్చినారా..?మళ్ళి ప్రెస్ మీట్ పెట్టి అయిన బహిరంగంగా చూపించ్చే దమ్ముందా మీకు పదవులు అమ్ముకున్న మీరు సేవ్ కాంగ్రెస్ అంటూ ప్రెస్ మీట్ లు పెడతున్నారు.2019 లో మండల అధ్యక్ష పదవి ఇవ్వక ముందు మీ జీవితం ఏంటీ మండల అధ్యక్షుడు ఇచ్చాక మీ జీవితం ఏంటీ బహిరంగ క్షమాపణ చెప్పాలంటున్న మణుగూరు మండల అధ్యక్షులు అని చెప్పుకుంటున్న వ్యక్తి 2019 ముందు ఎక్కడ ఉన్నాడు.స్థానికేతురడివైన నిన్ను పోదెం వీరయ్య పార్టీ కష్టాల్లో ఉందని పార్టీని బలపరచడం కోసం ఆరాటపడుతున్న సమయం లో కాళ్ళ వెళ్ళ పడితే దయాతలిచి మండల అధ్యక్షునిగా నియమిస్తే ఇదే అదునుగా అయన మంచితనాన్ని అలుసుగా తీసుకొని గలీజు దందా లు, బొమ్మ తుపాకీలతో బెదిరింపులు, రోడ్ల మీద నిలబడి ఇసుక లారీలను ఆపి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూల్ చేసిన పబ్బం గడుపుకునే నువ్వు ఈ రోజు పోదెం వీరయ్య ని విమర్శించె స్థాయి నీకు లేదు .సామాజిక వర్గం పేరుతో ఆదివాసీ ఎమ్మెల్యే పైన టార్గెట్ చేస్తున్నాట్టు అర్ధం అవుతుంది .దళిత ఆదివాసీ నాయకుడు ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీభద్రాచలం ఎమ్మెల్యే గా వునందున ఓర్చుకోలేకనే ఇవన్నీ చేస్తున్నారా.పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నువ్వు ఏ పార్టీ నుంచి వచ్చినవ్ రాహుల్ గాంధీ మంచి ఉద్దేశంతో ఆన్లైన్ లో యువజన కాంగ్రెస్ ఎలక్షన్స్ పెడితే వక్ర మార్గన నామినేషన్ వేసి కొంతమంది అనుచర వర్గం యువకుల ఓట్లు వేపించుకొని పదవి తీసుకున్న నువ్వు కాంగ్రెస్ వాదివా.పోగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో తెరాస కండువా కప్పుకున్న నువ్వా ఇవ్వాళ మాట్లాడేది నియోజకవర్గ నాయకులు అందరు కలిసి మాట్లాడుతుండగా వచ్చిన నీవు తప్ప తాగి మర్యాద లేకుండా అమర్యాదగా మాట్లాడి న్యూసెన్స్ చేసి ఎమ్మెల్యే పై పై కి వెళ్ళబోయినా పెద్దమనసుతో నబిడ్డ లాంటి వాడు అని క్షమిస్తే క్రమశిక్షణ చర్యలు వుంటాయేమో అని బయపడి ఎమ్మెల్యే నే నన్ను కొట్టిండని చెప్పి నీ మీద కేసు ఎక్కడ పెడతాడో అని ముందే భయపడి నువ్వే అల్లర్లు సృష్టిస్తూ ప్రెస్ మీట్ పెడుతూ కాంగ్రెస్ పార్టీ ని నాశనం చేస్తు న్నావ్ ఇకపై పినపాక లో ఎవరు పని చేయాలన్న పార్టీ సిద్ధాంతాల ప్రకారం క్రమశిక్షణ తో డీసీసీ ఆదేశాల మేరకే పని చేయాలి.సేవ్ కాంగ్రెస్ అని చెప్పి ఒక మూటగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారు పెయిడ్ ఆర్టికల్స్, బిర్యానీ పొట్లాలా, మందు చిల్లర బ్యాచ్ లతో సోషల్ మీడియా లో పోస్టులు పెట్టించి పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు క్షమాపణ చెప్పాలన్న నాయకులారా 4 సం నుండి మనం తింటున్న తిండి, తిరిగే కార్ లు బ్రతుకుతున్న బ్రతుకు పోడెం వీరయ్య పెట్టిన బిక్ష ఖబడ్దార్.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో భారత మొదటి ఉపప్రదాని దళిత వర్గాల ఆశాజ్యోతి సమతవాది బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలదండలు వేసి బాబు జగ్జీవాన్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఐ ఎం ఎ హాల్ నందు కుల సంఘాలు రాజకీయ నాయకులు మొదలయిన వారి సమక్షంలో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమనికి అధ్యక్షత వహించిన కలెక్టర్ శశాంక మాట్లాడుతూ బాబు జగ్జీవన్ ఏ పదవి అధిరోహించిన ఆ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని 27 సంవత్సరాల పిన్న వయసులో మంత్రి అయి జీవితాంతం అణగారిన వర్గాల పట్ల పోరాటౌ చేసిన వ్యక్తిని కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు ఈపీ ఎఫ్ మొదలు పట్టిన వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిన ఎందరో మహానుభావుల్లో బాబు జగ్జీవన్ ఒకడని ప్రధాని కావలసిన వ్యక్తి అగ్రకులాల రాజకీయం వల్ల కాలేకపోయారని ఎలా పోయారు అలాగే ఎల్ హెచ్ పి ఎస్, జై భీమ్ మిగతా కుల సంఘాలు అడిగినటువంటి అంబేద్కర్ భవనం కోసం స్థల సమీకరణ కోసం స్థలాన్ని పరిశీలించాలని ఆయన కోరారు భవనం కట్టేందుకు ఎస్డి ఎఫ్ నుంచి 50 లక్షల రూపాయలు ఇప్పిస్తానని మంత్రి సత్యవతి కూడా అంబేద్కర్ భవనం కోసం పది లక్షల రూపాయలు ఇచ్చారని పూర్తి చేశారు అలాగే ఆఫీస్ నందు అంబేద్కర్ హాల్ కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్, జడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, కలెక్టర్ శశాంక ఎస్పీ శర చంద్ర పవర్ మున్సిపల్ చైర్ పర్సన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న డి ఆర్ డి ఓ పిఓ సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆదర్శ వివాహాలు చేసుకున్న జంటలకు రూపాయలు రెండు లక్షల 50 వేల చెక్కులను ఎమ్మెల్యే జడ్పీ చైర్ పర్సన్ ఆంబోతు బిందు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

## నీచ రాజకీయాలు మానండి

**- పదవ తరగతి ప్రశ్నాపత్రం పేపర్ లీకేజీ అంతా బిజెపి ప్లాన్**

**- బిజెపి పీఠాలు కదులుతున్నాయి- ఎమ్మెల్యే శంకర్ నాయక్**



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 5 (మనం న్యూస్) : మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి సిగ్గుమాలిన పనులు అరాచకాలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి పదవ తరగతి తెలుగు పేపర్ లీకేజీ చేయడం మీడియాకి ఫోన్ చేసి లీకేజ్ ను బయట పెట్టడం ఇదంతా ఒక ప్లాన్ ప్రకారం బిజెపి చేస్తుందని లీకేజీ సృష్టికర్త ప్రశాంత్ బిజెపి కార్యకర్త అని భావితరాలను బిజెపి పాడు చేస్తుందని యువతని కాపాడండి అని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం లేని తొమ్మిది రాష్ట్రాల్లో ఇలానే ప్రభుత్వాన్ని కూలగొట్టి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు తెలంగాణపై పడ్డారని ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోమని ఆయన హితవు పలికారు. బిజెపి నాయకుల్లారా సన్నాసుల్లారా ఇప్పటికైనా మారండి బిజెపి పీఠాలు కదులుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పెట్రోలు డీజిల్ గ్యాస్ రేట్లు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందనీ యువత ఇటువంటి రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఫరీద్ టిఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు యాళ్ల మురళీధర్ రెడ్డి మార్నేని వెంకన్న గద్దె రవి గోగుల రాజు నెల్లికుదురు జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓట్లు అడుగుతే చాట ఛీపిరితో తరిమికొట్టండి

**-అందరి జాతకాలు అధిష్టానం దష్టిలో ఉన్నాయి**

**-ఎమ్మెల్యే రాజయ్య**



లింగాల ఘనపురం, ఏప్రిల్ 5, మనం న్యూస్ : వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓట్లు అడగటానికి వస్తే చాట ఛీపురు లతో తరిమి కొట్టాలని ఎమ్మెల్యే టి రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో దీప్తి పంక్షన్ హాలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంకు మండల అధ్యక్షులు బస్వాగని శ్రీనువాసు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య. జడ్పి చైర్మెన్ పాగల సంపత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సత్తిగిల్లా పడిందని దానిని జాకీతో లేపిన కష్టం అన్నారు. మరోవైపు బిజెపి పువ్వు వాడిపోతుందని గాటైనా విమర్శలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల జాతలకు అధిష్టానం దష్టిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గణపతి, రాష్ట్ర నాయకుడు చేవెళ్లి సంపత్, దిశా మెంబర్ భాగ్యమ్మ, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# డబుల్ ఇండ్లు ఎప్పుడిస్తారు సారూ....

**-ఈఎన్‌సి హరేరామ్‌ను అడ్డుకొని నిలదీసిన తుక్కాపూర్ నిర్వాసితులు**

**-అదనపు టిఎంసి పనులు కాగానే పట్టించుకోవడం లేదని ఆరోపణ**





తొగుట, ఏప్రిల్ 05, మనం న్యూస్: అదనపు టిఎంసి కాలువ నిర్మాణం కోసం భూములు ఇస్తే తుక్కాపూర్ గ్రామస్తులకు ప్లాట్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడంతో బుధవారం తుక్కాపూర్ భూ నిర్వాసితులు కాలువ నిర్మాణ పనులు పరిశీలించడానికి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సి హరేరామ్ వాహనాన్ని అడ్డుకొని నిలదీశారు. ఈ సందర్భంగా వారు ఈఎన్‌సితో మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టులోకి నీటిని తరలించడానికి నిర్మించతలపెట్టిన అదనపు టిఎంసి కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ చేసే సమయంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం తమ భూములు కోల్పోయామని, మళ్లీ మా భూములివ్వడానికి అంగీకరించమని తెలపడంతో అప్పటి సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులు సర్పంచ్ చిక్కుడు చంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులతో పలుమార్లు చర్చలు జరిపి అదనపు టిఎంసి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. 13 లక్షల పరిహారంతోపాటు తుక్కాపూర్ స్టేజి నుండి కాన్గల్ వెళ్లే దారిలో అర్హులైన వారందరికీ ప్లాట్లు అందించడంతోపాటు 200 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి గ్రామస్తులను ఒప్పించార న్నారు. తీరా పనులు ప్రారంభమై ఏడాది దాటినా గ్రామస్తులకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి వద్దకు వెళ్లి కోరినా ఆయన పట్టించుకోవడం లేదని, ఎమ్మెల్యే సైతం ప్లాట్లు, ఇండ్ల విషయంలో చొరవ తీసుకోవడం లేదన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగే సమయంలో గ్రామంలో ఇండ్లు దెబ్బతిన్నాయని, బాత్‌రూమ్‌లలోకి నీరు పైకి వస్తున్నాయని, ఇండ్లలో ఉండాలంటే రోజూ భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 80 శాతం భూములు ప్రాజెక్టు నర్మాణంలో కోల్పోగా గ్రామస్తులకు కూలీ పనులు దొరకక పూట గడవడమే కష్టంగా మారిందని వారి గోడు వెళ్లబుచ్చారు. అనంతరం ఈఎన్‌సి మాటాల్డుతూ గ్రామస్తులకు ప్లాట్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామన్న హామీ మా దృష్టికి రాలేదని, అది తమ పరిధిలోని విషయం కాదని, ప్రస్తుత సిద్దిపేట కలెక్టర్‌ను కలిసి సమస్యను చెప్పి వినతి పత్రం అందించాలని, సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారమయ్యే చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

### ప్లాట్లు, ఇండ్లు ఇస్తామంటేనే ఒప్పుకున్నం

### మాష్టి యాదయ్య



భూ సేకరణ సమయంలో సంతకాలు చేయడానికి గ్రామస్తులందరూ ఒప్పుకోకపోవడంతో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు చర్చల కు పిలిచి ప్లాట్లు, ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. పనులు మొదలు కాగానే నిర్వాసితులను పట్టంచుకో వడం లేదు. తుక్కాపూర్ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు గ్రామస్తులంతా కలిసి పోరాడుతాం.



### ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి

### చిక్కుడు స్వామి



మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు గ్రామ ంలోని వేయి ఎకరా లకు పైగా భూ ములను కోల్పో యాం. పరిహారం ఇవ్వడంలో సైతం వివక్ష చూపించారు. గ్రామంలో ఉండాలంటే ఇబ్బంది కరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుక్కాపూర్ గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి.

### ఉపాధి అవకాశాలు కల్పించాలి

### బర్రెంకల స్వామి



ప్రాజెక్టులో భూములు కోల్పోయి గ్రామస్తులకు పనులు లేక పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. యువతకు వారి అర్హతలను బట్టి ప్రాజెక్టులో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. గ్రామంలో ఉండాలంటే ఇబ్బందికరంగా ఉన్నందున సత్వరమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించాలి

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (మనం న్యూస్): భారతదేశ ఆణిముత్యం, బడుగు, బలహీ నవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ని పురస్కరించుకొని మంచిర్యాల చౌరస్తా వద్దనున్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసిన మంత్రి ఘనంగా నివాళులర్పి ంచారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కమలాకర్ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ మాసమన్నారు. దేశపురోగతి, ఔన్నత్యం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని, ఆయన కేవలం దళితులకు మాత్రమే నాయకులుగా భావించరాదని భారతదేశపు అణిముత్యమన్నారు. దళిత వర్గాల ఆశాజ్యోతిగా, సమతావాదిగా పేరొందిన జగ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి అని ఆయన దళిత జాతి కోసం మాత్రమే పోరాడే లేదని బడుగు,బలహీన వర్గాల కోసం, దేశ పురోగతి ఔన్నత్యం కోసం పోరాడారని అన్నారు. సమాజంలోని అసమానత లను తొలగిస్తూ ప్రతి ఒక్కరూ సమానమే అని పోరాడిన గొప్ప మహనీయులన్నారు. మహనీ యులు కన్న కలలు, ఆశయాలు చరిత్ర ఉన్నంత వరకు కొనసాగాల న్నారు. యువత మహను భావుల జయంతి వేడుకల్లో భాగస్వాములు కావాలని మంత్రి పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల సాధనతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాలని, అట్టడుగు నిరుపేదల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని దృఢ సంకల్పంతో దళిత బంధు అనే బృహత్తర మైన పథకం ప్రవేశపె ట్టారన్నారు. వెనుకబడిన తరగతుల్లోని ముదిరాజ్ గంగపుత్రులకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్న విధంగానే అంబేద్కర్ కన్న కలలు సాకారం చేసేందుకు దళిత బంధు పథకం ద్వారా నేరుగా దళిత లబ్ధిదారుల ఖాతాల్లో 10 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం జరిగింద న్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో దళితుల పట్ల వివక్ష చూపెడుతున్నారని, ఆ సంస్కృతిని ఉత్తరప్రదేశ్ కే పరిమితం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి అద్భుతమైన విద్య, కడుపునిండా భోజనం పెట్టి స్థాయిలో తెలంగాణ ఉందన్నారు. అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళిత వర్గాలకే కాదు యావత్ దేశానికి జాతీయ నేత అని, అందరికి సామజిక సమానత్వం,సమాన అధికారాలు రావాలని పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. రాబోయే తరాలకు మహనీయుల జీవిత చరిత్ర ను తెలియ జేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రంలో పెద్ద స్థాయి లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్పవ్యక్తి అని వారి సిద్ధాంతాలు, విలువలు అనుసరణీయమన్నారు. తనదైన శైలిలో బడుగు వర్గాలు, దళితుల అభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో మంత్రి పదవులు సమర్థవం తంగా నిర్వహించారన్నారు. దేశం లో హరిత విప్లవం విజయవంతం చేయడం లో వ్యవసాయ మంత్రి గా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, ట్రైనీ కలెక్టర్ నవీన్ నికొలస్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మున్సిపల్ క మిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నాతనియల్, కార్పొరేటర్లు గంట కళ్యాణి, కంసాల శ్రీనివాస్, సముద్రాల అజయ్, మేడి మహేష్, కొరివి వేణుగోపాల్, గంటల రేణుక, జి. ఆనంద్, కొంద్రా స్వరూప, గజ్జెల ఆనంద రావు, మేడి అంజయ్య, పూసల సంపత్, కల్లెపల్లి శంకర్, దళిత నాయకులు వెంకటమల్లయ్య, బి.శివయ్య ఇతర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేపర్ లీకేజ్ లో ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టేది లేదు

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి తో లీకేజ్ ప్రశాంత్ మాట్లాడినట్టు పోలీసుల వెల్లడించారు**

**-బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



జనగామ, ఏప్రిల్ 5, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం సిద్ధించకు ముందు దోపిడీ ల లూటీలు గాయాల పాలైన రాష్ట్రాన్ని చావుకు సిద్ధమై రాష్ట్రాన్ని సాధించుకుంటే కొన్ని దుష్ట శక్తులు తెలంగాణ రాష్ట్ర పరిపాలన ను పక్కదోవ పట్టించాలని విద్యార్థుల జీవితాలతో ఆడుకునేందుకు పేపర్ లీకేజీలు చేసిన వారిలో ఎంత పెద్ద వారినైనా వదిలిపెట్టేది లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు .జనగామ జిల్లా కేంద్రంలోని అతిథిగహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజ్ చేసిన ప్రశాంత్ తో గంట సేపు మాట్లాడడం ఆంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు .పచ్చని సంసారంగా సాగుతున్న పరిపాలన లో చిచ్చు పెట్టాలనుకుంటున్న బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు .లక్షమంది ఎస్ఎస్సి విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి స్వార్థం కోసం బిజెపి నాయకులే ప్రశ్నాపత్రాన్ని లీకేజ్ చేపించారని దూయబట్టారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు పేపర్ లీకేజీలో ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రశ్నాపత్రం లీకేజ్ చేసిన వారిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలని ఇందులో ఎంత పెద్ద వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లీకేజ్ ప్రశాంత్ తో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫోన్లో మాట్లాడినట్టు వరంగల్ సిపి వెల్లడించారని అన్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు వందలాదిమంది ఫోన్లు చేసి దోషులు ఎవరైనా ప్రజాక్షేత్రంలో నిలబెట్టే బాధ్యత మీ పైనే ఉందని ఫోన్లు చేస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకలజమున మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ది సిద్ధి లింగం తాళ్లపల్లి సురేష్ రెడ్డి మల్లిగారి రాజు వాంకుడు అనిత తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలి

**వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 05 (మనం న్యూస్): బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఐ. డి. ఓ. సి. కార్యలయం లో జ్యోతిని వెలిగించి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దూరదృష్టితో ఆనాడే జగ్ జీవన్ రామ్ రైతు ప్రయోజన పనులు చేశారన్నారు. 1946లో కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన సమయంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు అని అన్నారు.బాబు జగజీవన్ సస్య విప్లవం చేసినారు.జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా అవార్డులు రావడం పట్ల ఆయన ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మహనీయులను మనం అనుసరించి వారి ఆశయాలను పాటించాలన్నారు నేటికీ రిజర్వేషన్ల ప్రకారం గానే పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే బాగుపడతా రని అన్నారు నాలుగు గంటలు అభివృద్ధి పనులపై చదవా లని సూచించారు దేశ సేవ చేయాలంటే మహనీ యులను గుర్తు చేసుకోవాలన్నారు. నేడు రాష్ట్రంలో అనేక పథకాలు అమలులో ఉన్నాయని ప్రతి పేదవారికి చేరతాయని తెలిపారు. ఎస్పీ రక్షిత కే మూర్తి మాట్లాడుతూ దేశ సేవ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వ్యవసా యపరంగా జగ్జీవన్ రామ్ గ్రీన్ రెవల్యూషన్ తీసుకువ చ్చారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, వాకిటి శ్రీధర్, జడ్. పి. వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, ఎస్ సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నూషిత,పాటు ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, వెంకట్ రాములు, ఎర్రవల్లి భాస్కర్, కోళ్ల వెంకటేష్, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ కార్యాలయ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి



నూతనంగా నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.వనపర్తిలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్పీ కార్యాలయాన్ని బుధవారం సందర్శించి త్వరలో ప్రారంభించేందుకు గాను అవసరమైన చర్యలు చేపట్టాలని, తుది దశ పనులను వెంటనే పూర్తిచే యాలని కాంట్రాక్టరును మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ రక్షితమూర్తి ఏ. యస్. పి. షాకైర్ హుస్సేన్ డి. యస్. పి. ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.





# నిజామాబాద్

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



మిరుదొడ్డి, ఏప్రిల్ 05, మనం న్యూస్ః బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, ఏఎంసి ఛైర్మన్ వల్లాల సత్యనారాయణ, తెరాస మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరం నడుచుకుంటామన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, సూపరిండెంట్ నారాయణ, సందీప్, తెరాస నాయకులు, రాములు, మల్లయ్య, రాధాకృష్ణ, జగ్జీవన్ రామ్ గ్రామ కమిటీ అధయక్షులు చార్వాక కుమార్, తెరాస గ్రామ కమిటీ అధ్యక్షులు ధర్మారం బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి



మిరుదొడ్డి, ఏప్రిల్ 05, మనం న్యూస్ః అడవి పంది బైక్‌కు ఢీ కొట్టడంతో అదుపుతప్పి కింద పడగా తలకు గాయాలై ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 3వ తేదీన కాసులబాద్ గ్రామానికి చెందిన శ్రీకర్‌బాబు (17) బైక్‌పై హబ్షిపూర్ వైపు వెళ్తుండగా ఉదయం 10:30 గంటల సమయంలో అడవిపంది అడ్డురాగా అదుపుతప్పి బైక్ కిందపడడంతో గాయాలపాలై మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని కుటుంబాన్ని ఫారెస్ట్ అధికారులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. కాసులబాద్ గ్రామం నుండి హబ్సిపూర్ వెళ్లాలంటే అటవీ ప్రాంతం కావడంతో ప్రజలు ఎంతగానో భయపడుతున్నారు. కావున ఫారెస్ట్ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

**- సుమారు రూ.46 వేలు అందించిన 1991 ఎస్ఎస్‌సి బ్యాచ్**



మిరుదొడ్డి, ఏప్రిల్ 05, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడ్డ కొండ వెంకటేశం కుటుంబానికి 1991 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు సుమారు రూ.46 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తమతోటి మిత్రుడు అకాలమరణం చెందడం చాలా బాధాకరమన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎస్ఎస్‌సి బ్యాచ్ తరుపున సుమారు రూ. 46 వేలు వారి కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా దాతలుంటే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ క్యాక్రమంలో 1991 ఎస్ఎస్‌సి బ్యాచ్ సభ్యులు ర్యాకం మల్లేశం, గడ్డం విద్యాసాగర్, నేరెండ్ల పర్శరాములు, ఎండి. అహ్మద్, చంద్రశేఖర్, గడ్డం మహదేవ్, బాల్‌రాజుతోపాటు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ



బోధన్ ఏప్రిల్ 05, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బోధన్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నాగన్ పల్లి జాతీయ రహదారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఆటవిక పద్ధతిలో తమ నాయకుడిని అరెస్ట్ చేయడం జరిగిందని బిజెపి నాయకులు అన్నారు.రాష్ట్రంలో నియంత పాలన నడుస్తు న్నది అన్నారు. కార్యక్రమంలో బిజెపి బోధన్ మండల అధ్యక్షుడు మొస్రా పోశెట్టి, జిల్లా కార్యవర్గ సభ్యులు లచ్చప్ప, శక్తి కేంద్రం ఇన్చార్జులు నీలకంఠ రావు, నర్సింలు, నరేందర్, సాయిలు, భూత్ అధ్యక్షులు గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణ్ ,బాలు ,సాయిలు ,గోపి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నిజామాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 05 (మనం న్యూస్): భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అధ్యక్షతన కంఠేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో జెడ్పి ఛైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎమ్మెల్సీ రాజేశ్వర్, నగర మేయర్ నీతూకిరణ్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ ఆకుల లలిత, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి శశికళ, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఓల్ అంబేద్కర్ భవన్లో జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రాం జయంతి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, మాట్లాడుతూ, దేశానికి ఎన్నో రకాలుగా సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం అన్నారు. ఆయనను ప్రజలు అనునిత్యం స్మరించుకునేలా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న నూతన పార్కు కు బాబూ జగ్జీవన్ రాం పేరు పెట్టాలని నిర్ణయించామని ప్రకటించారు. మాల, మాదిగ దళిత సోదరుల కోసం సంఘ భవన నిర్మాణాలకై నియోజకవర్గ ఫండ్ నుండి రూ. 50లక్షల చొప్పున నిధులు కేటాయిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. జెడ్పి చైర్మన్ విఠల్ రావు, ఎమ్మెల్సీ రాజేశ్వర్ లు మాట్లాడుతూ, కులాలను పక్కనపెట్టి, జగ్జీవన్ రాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కుగ్రామంలో, అట్టడుగు వర్గంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రాం బడుగు బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పాయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన జాతీయ నాయకుడు అని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రాం సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. దళిత కుటుంబాల పిల్లల కోసం రాష్ట్రంలో వందలాది సంఖ్యలో ఎస్సీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, సుమారు లక్ష మందికి కార్పొరేట్ తరహాలో అన్ని అధునాతన వసతులతో కూడిన నాణ్యమైన విద్యను తమ ప్రభుత్వం అందిస్తోందన్నారు. దీని కోసం ఒక్కో విద్యార్థిపై ఏటా సగటున లక్షా 20 వేల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. దళిత విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాల్లో చదువుకునేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద 20 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. సమాజంలోని ఇతర అన్ని వర్గాల వారితో సమానంగా దళిత కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించి, మరో పది మందికి ఉపాధి కల్పించాలనే సదాశయంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు జయంతి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెల్లదీస్తున్నామని, మన దేశం అభివృద్ధి దిశగా ముందుకు పయనం సాగిస్తోందని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. దశాబ్దాల కాలం పాటు కేంద్ర మంత్రివర్గంలో బాబూ జగ్జీవన్ రామ్ కొనసాగినప్పటికీ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి 1973లో ఐ ఎఫ్ ఎస్ సాధించేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. సమాజాన్ని ఆకలింపు చేసుకుని మన హక్కులను సాధించుకునేందుకు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు కేవలం ర్యాంకులు, మార్కుల ప్రాతిపదికన కాకుండా, మహనీయుల గురించి తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు.

ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 15 జంటలకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రుసుము అందజేశారు. అలాగే, రాష్ట్ర స్థాయి వకృత్వ పోటీల్లో ప్రతిభ చాటిన వర్ని బాలికల వసతి గృహం పదవ తరగతి విద్యార్థిని సునీతను ము ఖ్య అతిథులు అభినందిస్తూ, జ్ఞాపికను బహూక రించారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ ప్ర భాకర్ రెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రవి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికా రులు, ఉద్యోగ, దళిత సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

- **ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న పోలీస్ శాఖ**
- **బీజేపి మండల పార్టీ అధ్యక్షులు ఎలుముల దేవరాజు**

మిరుదొడ్డి, ఏప్రిల్ 05, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని మిరుదొడ్డి మండల బీజేపి అధ్యక్షులు ఎలుముల దేవరాజు అన్నారు. బుధవారం తాను ఇంట్లో ఉండగా మిరుదొడ్డి పోలీసులు తమ ఇంటికి వచ్చి అక్రమంగా అరెసుట చేసి గ్రామంలో తిప్పుతూ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ వ్యవస్థ కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు వారి విధులకు విలువనివ్వాలి కానీ రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ము కాయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో బీజేపి పార్టీ అధికారంలోకి వస్తుందనే ఆలోచనతో సీఎం కేసీఆర్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులుండవన్నారు. అరెస్టుచేయబడిన వారిలో తోకల శ్రీనివాస్ రెడ్డితో పాటు తదితరులున్నారు.

**–తెరాస పార్టీవి పిరికిపంద చర్యలు**

**–కొండాపూర్ ఉప సర్పంచ్ జిగిరి అమర్**

రాష్ట్రంలో బీజేపి పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యలు చేపడుతుందని కొండాపూర్ ఉప సర్పంచ్ జిగిరి అమర్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల బీజేపి నాయకులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అరెస్టులను నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. లిక్కర్ స్కామ్‌లో



కవిత బయటపడకుండా ఉండేందుకు అటువైపు ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం కేసీఆర్ అనవసరంగా బీజేపి పార్టీ నాయకులపై అరెస్టుల పర్వంతో కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పోలీస్ వ్యవస్థ అన్ని పార్టీలను సమానంగా చూడాల్సిందిపోయి రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలకడం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మరి స్వామి, చీమల ఎల్లం, మల్లుపల్లి నారాయణరెడ్డి, నవీన్‌రెడ్డి, భాస్కర్, నవీన్, గిరీష్, ఎల్లం, కర్ణాకర్, బయ్యారం రమేష్‌లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమ కోసం పోరాడిన మహనీయుడు

నిజామాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 5 (మనం న్యూస్): అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పిసిసి కార్య నిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ భవన్ నందు ఆయన చిత్రపటానికి, కంఠేశ్వర్ రైల్వే కమాన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ చిన్న కుటుంబంలో పుట్టిన జగ్జీవన్ రామ్ గారు కష్టపడి విద్యాభ్యాసం చేసి ఆనాడు అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయం కోసం గలం విప్పిన గొప్ప నాయకుడని, అణిచివేయబడిన తెగలు, కులాల కొరకు ఆయన చేసిన పోరాటం ఎవరు మరువలేనిదని, నేహ్రు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆయన క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారని, చిన్న స్థాయి నుంచి కష్టపడి ఎదిగిన అంబేద్కర్ గారు, జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీకి ఆదర్శమని, యువతరానికి ఆయన క్రమశిక్షణ పట్టుదల ఆదర్శమని ,అట్టడుగు వర్గాలకు అన్యాయం జరుగుతున్నప్పుడు పదవులు త్యాగం చేసిన ఘనత జగ్జీవన్ రామ్దని ,స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తర్వాత ఆయన చేసిన సేవలు మరువలేనివని, మంత్రివర్గంలో పనిచేస్తూ ఎన్నో కొత్త సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తి అని, వాటన్నింటినీ విజయవంతం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో సమాన న్యాయం జరగాలని పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి అని ఆయన అన్నారు స్వాతంత్ర పోరాటంలో గాని స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయనకి మరువలేనిదని ఆయన అన్నారు వారి కుమార్తె మీరా కుమారి కాంగ్రెస్ పార్టీలో పనిచేసి తెలంగాణ ఏర్పాటులో ఎంతో కృషి చేసిందని, వారి కుటుంబం దేశ సేవ కోసం అంకితమైన కుటుంబమని ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, దయాకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉష ,కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్ ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశాబి, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, నగర ఏస్సి అధ్యక్షులు వినయ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగరావు, అవిన్, ముషు పటేల్ ,ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట

## మాజీ ఉప ప్రధానికి ఘన నివాళి




డిష్పల్లి ఏప్రిల్ 5 (మనం న్యూస్):: దేశ మాజీ ఉప ప్రధాని మరియు మాజీ కార్మిక మంత్రి,మేధావి ,హక్కుల నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని తెలంగాణ యూనివర్సిటీలోని ఆరట్స్ కళాశాలలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ,డాక్టర్ భ్రమరాంబిక మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ గొప్ప దార్శానికుడు అని, ఉన్నత చదువులు బెనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నాడని, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడా డని విద్యార్థులు జగ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకోవాలని, స్వతంత్ర భారతదేశంలో 33 సంవత్సరాలు మంత్రిగా పనిచేశారని, విద్యార్థులు జగ్జీవన్ రామ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు పాటుపడాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మంత్రి మా గోడు వినండి...

**- సంఘ బహిష్కరణ చేసారని**

**- రామన్న పెట్ ముదిరాజ్ సంఘం**




వేల్పూర్ ఏప్రిల్ 5 (మనం న్యూస్): వేల్పూర్ మండలం రామన్న పెట్ గ్రామంలోని కుంట కింది సంఘం, గడ్డం సంఘం, బొమ్మ సంఘం, ఈర్ల ముదిరాజ్ సంఘ సభ్యులను 300 మందిని వీడిసి వారు సంఘ బహిష్కరణ చేసారంటూ నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు లింబాద్రి, రుక్మిణి లు మాట్లాడుతూ..రామన్నపేట గ్రామంలోని కప్పల వాగు నుంచి సంగేమ్ కిషన్ తండ్రి రాజన్న అను వ్యక్తి ఇసుకను అక్రమంగా జేసీబీ తో లోడింగ్ చేస్తూ, ట్రాక్టర్లు టిప్పర్లతో పాటు భారీ వాహనాలతో తరలిస్తున్నారని అన్నారు. దీనివల్ల రాత్రిళ్ళలో పెద్దపెద్ద వెహికిల్స్ తో ఇసుక నడపడం వల్ల రాత్రిళ్ళు నిద్ర పట్టడం లేదని, పంట పొలాలు తోటలకు వెళ్లి రాత్రిళ్ళు కరెంటు మోటార్ల దగ్గరికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇసుక తరలిస్తున్న వెహికల్స్ మా కులస్తుల పైకి వస్తున్నాయని దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మా ముదిరాజ్ లు నివసించే గల్లీలో నుంచి ఇసుకను తరలించవద్దని వీడిసి వారికి విన్నవించగా మా కులస్తులను గ్రామ బహిష్కరణ చేశారని వాపోయారు. గ్రామంలో మాకు ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా కిరణ్ షాప్, నిత్యవసర వస్తువులు ఏమి కనుక్కోనివ్వడం లేదని, గ్రామంలో మాకు ఏ వస్తువులు అమ్మడం లేదని అన్నారు. కిరాయి ఉన్న ఇళ్లలో నుంచి ఒకటో తేదీ వరకు ఖాళీ చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులను స్కూల్ కు పంపిస్తే అక్కడ ఇతర కులస్తులు విద్యార్థులతో మాట్లాడినివ్వకుండా, ఆడుకోకుండా చేస్తున్నారని అన్నారు.వివిధ కులవృత్తుల వారి నుంచి మాకు ఎలాంటి పనులు సహాయం చేయనీయకుండా ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఎవరైనా మాతో మాట్లాడినా, బైకుల పైన వెళ్లిన లక్ష జరిమానా అంటూ బయపెడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్ ఐ, సి ఐ, సర్పంచ్, ఎంపిటిసి, లకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.ప్రెస్ మీట్ లో పందేన తిరుపతి, జాగర్ల గంగాధర్, గడ్డం శ్రీనివాస్, జాగర్ల నర్సయ్య, జాగర్ల గణేష్, పొన్నాల చిన్నయ్య, గడ్డం రాజమని, జంగడి గంగా నర్సు, మర్రి కవిత, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి

బషీరాబాద్ ఏప్రిల్ 5 మనం న్యూస్ బషీరాబాద్ మండలం లో కంసాన్పల్లి ( బి) గ్రామంలో బుధవారం రోజు సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ రచించి మనకు అందించిన వ్యక్తి గొప్ప మహా వ్యక్తి అని పేర్కొన్నారు. మొట్టమొదటిగా ప్రతి భారతీయ పౌరునికి 18 సంవత్సరాలు అయినా వ్యక్తి ఓటు హక్కును కల్పించింది డాక్టర్. బిఆర్ అంబేద్కర్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య , సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కట్టెల మల్లేశం వివిధ గ్రామ సర్పంచులు భీమప్ప నారాయణ వెంకటరెడ్డి రవికుమార్ విష్ణువర్ధన్ రెడ్డి మాధవరెడ్డి సుధాకర్ రెడ్డి శంకరప్ప కృష్ణ శ్రీను శేఖర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ సంఘం వారు గ్రామ పెద్దలు గ్రామం ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు మరియు అక్కడికి వచ్చిన ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

## గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం జయంతి



కోడంగల్ ఏప్రిల్5 5 మనం న్యూస్ కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ గ్రామంలో మాజీ ఉపప్రధాని, బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ నర్సిములు, వాటర్ మెన్ యాలాల వెంకటయ్య,కార్మికులు తూల రాజు, డావుల రాములు, బిజెపి నియోజకవర్గ ఐటి సెల్ నాయకులు ఆర్. ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# సంకెళ్లతో ఆరు గంటలు ఈత..

### ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన స్విమ్మర్



న్యూఢిల్లీ: చేతులు లేకుండా ఈత కొట్టడం అనేది అత్యంత ప్రావీణ్యం ఉన్న ఈతగాళ్ళు కూడా ఊహించలేరు. చేతికి సంకెళ్లు ధరించి ఈది గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ సొంత చేసుకోవడం అంత సులువు కూడా కాదు. కానీ, ఈజిప్టుకు చెందిన ఓ ఈతగాడు మాత్రం అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. ఏకంగా 11 కిలో మీటర్లు ఈదుకుంటూ వెళ్లి ప్రపంచ రికార్డులు బద్దలు కొట్టాడు. ఈజిప్షియన్ స్విమ్మర్ షెహబ్ అల్లం 7.238 మైళ్ళు (11.649 కిమీ) హ్యాండ్ కఫ్‌లు ధరించి చాలా దూరం ఈత కొట్టినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. చేతికి సంకెళ్లు ధరించి దాదాపు ఆరు గంటల పాటు ఈదాడు. అరేబియా గల్ఫ్ యొక్క ఓపెన్ వాటర్‌లో జరిగింది. అక్కడ అతను ఈత కొట్టే మొత్తం వ్యవధిలో చేతికి సంకెళ్లు ధరించాడు. సహాయక పడవను తాకడానికి అనుమతించబడలేదు. శిక్షణ సమయంలో తాను చేతికి సంకెళ్లు వేసుకున్నప్పుడు అందరి దృష్టిని ఆకర్షించాను అని షెహబ్ తెలిపాడు. తాను నిశ్శబ్ద ప్రదేశాలలో ఈత కొట్టడానికి ఇష్టపడతాను అని చెప్పాడు. రికార్డ్ బ్రేకింగ్ ఎలైట్‌లో ఉన్నాననే భావన తనకు సూపర్ హీరో అనే భావనను ఇస్తుంది పేర్కొన్నాడు. సాధ్యమైనంత ఎక్కువ కాలం పాటు రికార్డ్‌లలో తన స్థానాన్ని కొనసాగించేలా చేస్తుందన్నాడు. సర్టిఫికేట్‌ని చేతిలో పట్టుకునే వరకు నా లక్ష్యం పూర్తయిందని భావించలేకపోయాను అని అతను చెప్పాడు. ఇంతకు ముందు సాధించిన విజయాల కంటే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్‌గా ఉండటం తనకు చాలా ఆనందాన్ని ఇచ్చింది అని చెప్పాడు.ఆరు గంటల పాటు సాగే ఈ స్విమ్ ద్వారా షెహబ్ గొప్పతనం కోసం పాటుపడేలా ఎందరికో స్ఫూర్తినిస్తుందని రికార్డ్ కీపింగ్ ఆర్గనైజేషన్ పేర్కొంది. రాబోయే కాలంలో షెహబ్ సాధించిన చరిత్రను గుర్తించు కుంటారని తెలిపింది. మానవ సామర్థ్యానికి, మానవ ఆత్మ శక్తికి షెహబ్ సాధించిన విజయాలే ఉదాహరణ అని పేర్కొంది.

# షకీబ్ అల్ హసన్ స్థానంలో జేసన్ రాయ్..

### కేకేఆర్ కీలక నిర్ణయం



కోల్‌కతా: స్టార్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ ఐపీఎల్ 16వ సీజన్‌కు పూర్తిగా దూరమైన విషయం తెలిసిందే. దీంతో అతడి స్థానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ మరో కీలక ఆటగాడిని తీసుకుంది. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జేసన్ రాయ్‌కు రూ. 2.8 కోట్లను ఆఫర్ చేసి సొంతం చేసుకుంది. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్ రూపంలో కీలక బ్యాటర్ కేకేఆర్‌కు దూరం కాగా.. బ్యాటింగ్ ఆర్డర్‌లో జాసన్ రాయ్ చేరడం తప్పకుండా ఆ జట్టుకు సానుకూలాంశంగా మారుతుంది. షకిబ్ స్థానంలో రాయ్‌కు అవకాశం కల్పించిన ఫ్రాంచైజీ.. శ్రేయస్ అయ్యర్‌కు రిప్లేస్మెంట్‌పై మాత్రం నిర్ణయం తీసుకోలేదు. నితీశ్ రాణా నాయకత్వంలోని కోల్‌కతా నైట్రైడర్స్ ఆడిన ఒక్క మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో ఓటమిపాలైంది. తన తదుపరి మ్యాచ్లో ఏప్రిల్ 6న కోల్కతా వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. 2021లో సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన జేసన్ రాయ్ 5 మ్యాచుల్లో 150 పరుగులు మాత్రమే చేశాడు. గతేడాది డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించిన ప్పటికీ 'బయోబబుల్' వాతావరణంలో ఆడలేనని ఇంటికే పరిమితమయ్యాడు.

#### పంజాబ్ కూడా..

పంజాబ్ కింగ్స్ యువ ఆటగాడు రాజ్‌అగద్ బవా స్థానంలో మరో యువ ఆల్రౌండర్ గుర్నూర్ సింగ్ బ్రార్‌ను ఎంపిక చేసుకుంది. కేవలం రూ. 20 లక్షలకే సొంతం చేసుకున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు ప్రకటించారు. గతేడాది కేవలం రెండు మ్యాచ్లను మాత్రమే ఆడిన బ్రార్ గాయం కారణంగా ఐపీఎల్ 16వ సీజన్కు దూరమైనట్లు పంజాబ్ కింగ్స్ యాజమాన్యం వెల్లడించింది. గుర్నూర్ సింగ్ బ్రార్ గతేడాదే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం గమనార్హం. ఇప్పటి వరకు 5 ఫస్ట్‌క్లాస్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడిన బ్రార్ 107 పరుగులు చేశాడు. 3.80 ఎకానమీతో ఏడు వికెట్లు పడగొట్టాడు.

# ఏంటా చెత్త బ్యాటింగ్..

## యువ ప్లేయర్‌పై సెహ్వాగ్ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో దొరికిందే అవకాశంగా.. కొందరు యువ క్రికెటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. కీలకమైన ఇన్నింగ్స్ ఆడుతూ.. తమ జట్లకు బ్యాక్‌బోన్‌గా నిలుస్తున్నారు. కానీ.. పృథ్వీ షా మాత్రం పదే పదే విఫలమవుతున్నాడు. ఒకప్పుడు టీమిండియాకూ ప్రాతినిధ్యం వహించిన ఇతను, ఇప్పుడు జట్టులో చోటు దక్కించుకోవడం కోసం నానాతంటాలు పడుతున్నాడు. ఐపీఎల్ లాంటి అవకాశాన్ని కూడా చేజేతులా పోగొట్టుకుంటున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లు ఆడిన అతగాడు.. తొలి మ్యాచ్‌లో 12 పరుగులకి, రెండో మ్యాచ్‌లో ఏడు పరుగులకే ఔటయ్యాడు. అనవసరమైన షాట్ల జోలికి వెళ్లి.. తన వికెట్ కోల్పోయాడు. ఈ నేపథ్యంలోనే టీమిండియా మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ అతనిపై ఘాటు విమర్శలు గుప్పించాడు. ఓవైపు శుభ్మన్ గిల్, రుతురాజ్ పరుగుల వరద పారిస్తుంటే.. షా మాత్రం చెత్త షాట్లతో తప్పులు చేస్తూ, వెనుకబడే ఉన్నాడని చురకలంటించాడు.సెహ్వాగ్ మాట్లాడుతూ.. ''గతంలోనూ ఇలాంటి చెత్త షాట్లతోనే పృథ్వీ షా చాలాసార్లు తన వికెట్ సమర్పించుకున్నాడు. అవే తప్పులు పదే పదే చేస్తున్నాడు కానీ, వాటి నుంచి గుణపాఠాలు మాత్రం నేర్చుకోలేకపోతున్నాడు. అదే శుబ్మన్ గిల్ విషయానికొస్తే.. ఒకప్పుడు షా కెప్టెన్సీలో అండర్–19 క్రికెట్ ఆడాడు. అలాంటి శుభ్మన్ ఇప్పుడు టీమిండియా తరఫున టెస్టులు, వన్డేలు, టీ20లలో కీలక ప్లేయర్గా ఎదిగాడు. ఐపీఎల్లోనూ సత్తా చాటుతున్నాడు. శుభ్మన్తో పాటు రుతురాజ్ గైక్వాడ్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటికే అతగాడు అత్యధిక పరుగులు చేసి, ఆరెంజ్ క్యాప్ గెలిచాడు. ఇలా వీళ్లిద్దరు పరుగుల వర్షం కురిపిస్తూ.. దూకుడు ప్రదర్శిస్తున్నారు. కానీ.. షా మాత్రం ఐపీఎల్లో నిలకడైన ప్రదర్శన కనబరచలేకపోతున్నాడు'' అంటూ పృథ్వీ షా ఆటతీరుని విమర్శించాడు. షాట్స్ ఎంపిక విషయంలో షా జాగ్రత్త వహించాలని.. తన సత్తా చాటుకుంటేనే అతనికి గుర్తింపు ఉంటుందని సూచించాడు. లేకపోతే.. కష్టాలు తప్పవంటూ హెచ్చరించాడు. మరి.. షా ఎలా రాణిస్తాడో చూడాలి.

# ముంబయి ఫైనల్ చేరడం కష్టమే

### సన్‌రైజర్స్ మాజీ కోచ్ టామ్ మూడీ



ముంబయి: గత ఐపీఎల్ సీజన్లో తీవ్రంగా నిరాశపరిచిన ముంబయి ఇండియన్స్.. ఈ సారి కూడా పేలవ ప్రదర్శనతోనే టోర్నీని ఆరంభించింది. తొలి మ్యాచ్లో బెంగళూరుపై 8 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దీంతో పలువురు ఆ జట్టుపై ఇప్పటి నుంచే విమర్శలు చేయడం ప్రారంభిస్తున్నారు. సన్రైజర్స్ మాజీ కోచ్ టామ్ మూడీ కూడా ఆ జాబితాలో చేరాడు. ఇదే ప్రదర్శన కొనసాగిస్తే ఈ సారి కూడా రోహిత్ సేన ఫైనల్‌కు చేరడం కష్టమని జోస్యం చెప్పాడు.'ముంబయి జట్టు పేలవ ప్రదర్శనపై ఆందోళన చెందుతున్నాను. నేను ఐపీఎల్ ప్రారంభానికి ముందు కూడా ఇదే చెప్పాను. వారు ఫైనల్ వరకు చేరుకుంటారని నేను అనుకోవడం లేదు. రోహిత్ సేనలో చాలా లోపాలు ఉన్నాయి. జట్టు సమతుల్యత లోపించింది. మ్యాచ్లో అన్ని అన్ని స్థానాల్లో మెరుగ్గా బౌలింగ్ చేసే దేశీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు కరవయ్యారు. ఇక విదేశీ ఆటగాళ్ల విషయంలోనూ వారికి సమతుల్యత లేదు' అని మూడీ ఓ ఛానల్‌తో ఆ జట్టు ప్రదర్శనపై విశ్లేషించాడు.ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచి ఛాంపియన్ జట్టుగా నిలిచిన ముంబయి ప్రదర్శన ఇటీవలి కాలంలో పేలవంగా ఉంటోంది. జట్టులో మ్యాచ్ విన్నర్లు ఉన్నప్పటికీ ఫలితం మాత్రం రావడం లేదు. ఇక ముంబయి తన తదుపరి మ్యాచ్లో చెన్నై జట్టుతో ఈ నెల 8న సొంత మైదానంలో తలపడనుంది.

# అతడు అద్భుతంగా ఆడుతున్నాడు..

### టీమ్ఇండియాకూ ఎంపికయ్యే అవకాశాలున్నాయి

### గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్య



న్యూఢిల్లీ: ఢిల్లీతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిలో పడ్డాడు గుజరాత్ ఆటగాడు సాయి సుదర్శన్. టాప్ ఆర్డర్ విఫలమైనప్పటికీ.. భారీ షాట్లు ఆడుతూ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు ఈ తమిళనాడు కుర్రాడు. 48 బంతుల్లో అజేయంగా 62 పరుగులు చేసి తన సత్తా చాటాడు. అతడి ఆటతీరును కెప్టెన్ హార్దిక్ పాండ్య మెచ్చుకున్నాడు. అతడు ఇలాగే ఆడితే టీమ్ఇండియాలో భాగమయ్యే అవకాశాలూ ఉన్నాయని అంచనా వేశాడు.'సాయి చాలా అద్భుతంగా ఆడుతున్నాడు. అతడికి, సహాయక సిబ్బందికి ఆ క్రెడిట్ దక్కుతుంది. అతడు గత 15 రోజుల్లో చేసిన బ్యాటింగ్ ప్రదర్శన అతడి కష్టానికి ప్రతిఫలం. అతడు ఇలాగే ముందుకెళితే.. నా అంచనా తప్పుకాకపోతే.. మరో రెండేళ్లలో ఫ్రాంచైజీ క్రికెట్‌లో గొప్పగా ఏదైనా చేస్తాడు.. టీమ్ఇండియాకూ ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి' అని హార్దిక్ మెచ్చుకున్నాడు.తొలి మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన సాయి చెన్నైపై ఛేదనలో 22 పరుగులు చేశాడు. ఇక రెండో మ్యాచ్‌లో అలవోకగా షాట్లు ఆడి తన సత్తా చాటాడు. సుదర్శన్‌ను వేలంలో గుజరాత్.. కనీస ధర రూ.20 లక్షలకే సొంతం చేసుకోవడం గమనార్హం.

# పురుషుల క్రికెట్‌లో లేడీ అంపైర్..

### చరిత్రలో ఇదే తొలిసారి



న్యూజిలాండ్: అంతర్జాతీయ పురుషుల క్రికెట్లో సరికొత్త శకం మొదలైంది. మెన్స్ అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో ఒక మహిల అంపైర్ తొలిసారి విధులు నిర్వర్తించింది. న్యూజిలాండ్‌కు చెందిన కిమ్ కాటన్ అనే మహిళ అంపైర్ ఈ ఘనతను సొంతం చేసుకుంది. బుధవారం న్యూజిలాండ్, శ్రీలంకల మధ్య జరిగిన రెండో టి20లో కిమ్ కాటన్ ఫీల్ అంపైర్‌గా రంగంలోకి దిగింది. గతంలో హామిల్టన్ వేదికగా న్యూజిలాండ్, భారత్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈమె థర్డ్ అంపైర్‌గా వ్యవహరించింది. కానీ.. ఈసారి ఫీల్ అంపైర్‌గా అడుగుపెట్టి, పురుషుల క్రికెట్‌లో సరికొత్త శకానికి నాంది పలికింది.ఇదొక్కటే కాదండోయ్.. కిమ్ కాటన్ తన పేరిట చాలా రికార్డులే లిఖించుకుంది. 2020లో మెల్బోర్న్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఐసీసీ వుమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరించి.. ఈ ఫీట్ నమోదు చేసిన తొలి మహిళా అంపైర్‌గా కిమ్ కాటన్ చరిత్ర సృష్టించింది. ఆ తర్వాత మూడు మహిళల టీ20 వరల్డ్ కప్‌నకు (2020, 2022, 2023) అంపైర్‌గా పని చేసిన కాటన్.. వన్డే వరల్డ్ కప్‌లోనూ అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తించింది. మహిళా అంపైర్లలో ఈ రికార్డ్ ఎవ్వరికీ దక్కలేదు. ఓవరాల్‌గా కిమ్ కాటన్ ట్రాక్ రికార్డ్ గురించి మాట్లాడుకుంటే.. 2018 నుంచి ఈమె 54 టీ20 మ్యాచ్‌లు, 24 వన్డే మ్యాచ్‌లకు అంపైర్‌గా విధులు నిర్వర్తించింది.

# వద్దన్నాను.. మేకప్ వేసుకుని వచ్చేశాడు..

### 'ఏంటమ్మా' పాట వెనుక కథ ఇది



'ఏంటమ్మా ఏంటమ్మా'.. ప్రస్తుతం యూట్యూబ్‌ను షేక్ చేస్తోన్న పాట ఇది. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, పూజాహెగ్డే జంటగా నటించిన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాలోని ఈ గీతం మంగళవారం విడుదలై కొన్ని గంటల్లోనే 17 మిలియన్ల వ్యూస్ దక్కిం చుకుంది. సల్మాన్‌ఖాన్, వెంకటేశ్‌తోపాటు రామ్‌చరణ్ ఇందులో భాగం కావడంతో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. లుంగీ ధరించి.. ఈ ముగ్గురూ కలిసి వేసిన మాస్ స్టెప్పులు హు షారెత్తించేలా ఉన్నాయి. ముఖ్యంగా చెర్రీ ఎంట్రీ ఇవ్వడంతోనే ఇది మరోస్థాయికి వెళ్లిందం టూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరి, ఈ పాటలో చరణ్ ఎలా భాగమయ్యారో తెలుసా..!

**''సరే.. రేపు రా చూద్దాం''**

'కిసీ కా బాయ్ కిసీ కీ జాన్' షూట్ హైదరాబాద్‌లో గతేడాది జరిగింది. సల్మాన్‌ఖాన్– వెంకటేశ్‌పై కీలక సన్నివేశాలను ఇక్కడే చిత్రీకరించారు. ఆ సమయంలో ఓసారి సల్మాన్‌ని కలవడానికి చరణ్ ఈ సినిమా సెట్స్‌కు వెళ్లారు. తాను కూడా ఈ సినిమాలో భాగం కావాలనుకున్నట్లు సల్మాన్‌తో చెప్పారు. అప్పుడు దానికి సల్మాన్ అంగీకరించలేదు. ''మీతో, వెంకటేశ్ సర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది'' అని చరణ్ తన మనసులో మాట పదే పదే చెప్పడంతో ఆయన కోరికను అర్థం చేసుకున్న సల్మాన్.. ''సరే.. రేపు రా చూద్దాం'' అన్నారట. సల్మాన్ మాటతో ఆనందించిన చరణ్.. మరుసటి రోజు ఉదయాన్నే మేకప్ వేసుకుని సెట్‌లోకి అడుగుపెట్టేశారు. అలా, ఆయన ఈ పాటలో భాగమయ్యారు. ఈ ముగ్గురూ డ్యాన్స్ చేయగా.. జానీ మాస్టర్ కంపోజ్ చేశారు. ఇదే విషయాన్ని 'గాడ్‌ఫాదర్' రిలీజ్ టైమ్‌లో సల్మాన్ వెల్లడించారు.

**అదే సెట్..!**

'ఏంటమ్మా'.. పాటను చిత్రీకరించిన ప్లేస్‌ను చూస్తే ఆ సెట్ ఎక్కడో చూసినట్టు అనిపిస్తుంది కదా. అది నిజమే ఈ సెట్ తెలుగువారికి గతంలోనే పరిచయం. చిరంజీవి–రామ్‌చరణ్ కలిసి నటించిన 'ఆచార్య' చిత్రంలో కనిపించే ధర్మస్థలి సెట్ అది. 'ఏంటమ్మా' పాటలో కనిపి ంచే దేవాలయం.. ధర్మస్థలిలో కనిపించే అమ్మ వారి ఆలయం ఒక్కటే. కాకపోతే ఈ పాటకు అనుగుణంగా దేవాలయం.. ఆ పరిసరాల్లో కొన్ని మార్పులు చేశారు. 'ఆచార్య' కోసం చిరంజీవికి చెందిన 20 ఎకరాల్లో ధర్మస్థలిని నిర్మించిన విషయం తెలిసిందే. ఫర్హాద్ సామ్జీ తెరకెక్కిస్తున్న 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' ఈద్ సందర్భంగా ఏప్రిల్ 21న విడుదల కానుంది.

మనం మూవీ

# బాలీవుడ్ స్టార్ హీరోతో కలిసి ఎన్టీఆర్ మల్టీస్టారర్ మూవీ..!



హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్ సక్సెస్ సాధించి బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా 'వార్2' రానుంది. 'బ్రహ్మాస్త్ర' దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ సీక్వెల్‌కు దర్శకత్వం వహించనున్నారు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ట్రెండింగ్ అవుతోన్న ఈ సినిమా గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టులో ఎన్టీఆర్ కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'వార్2'లో ఎన్టీఆర్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌కు మధ్య యాక్షన్ సన్నివేశాలు హోరా హోరీగా ఉండనున్నాయట. ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న యశ్ రాజ్ ఫిలిమ్స్ సన్నిహిత వర్గాలు ఓ బాలీవుడ్ మీడియాతో మాట్లాడుతూ 'వార్2'లో నటించడానికి ఎన్టీఆర్ అంగీకరించినట్లు చెప్పినట్లు సమాచారం. అంతే కాదు ఈ సీక్వెల్ కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుందని అంటున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు కానీ తారక్ మాత్రం ఈ భారీ యాక్షన్ మూవీలో నటించడం ఖాయమనే అంటున్నారు. 'వార్2' షూటింగ్ ఈ ఏడాది చివరలో ప్రారంభం కానుంది. యశ్‌రాజ్ ఫిలిమ్స్ సంస్థ నిర్మిస్తున్న స్పై యూనివర్స్ చిత్రాల వరుసలో ఇది ఏడవది. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. ఇందులో ఆయన సరసన బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఆడిపాడనుంది.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' షురూ..



'ఉస్తాద్ భగత్‌సింగ్'.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబోలో రానున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా అని పవర్‌స్టార్ అభిమానులు వేచి చూస్తున్నారు. హరీశ్ శంకర్ సైతం తన అభిమాన నటుడిని డైరెక్ట్ చేయడం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే దర్శకుడు హరీశ్ బుధవారం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అప్డేట్ బయటపెట్టారు. నేటి నుంచి ఈ సినిమా షూట్ మొదలైనట్లు చెప్పారు. ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తోన్న రోజు వచ్చేసిందని పేర్కొంటూ.. 'మంచి మిత్రులు' సినిమా నుంచి 'ఎన్నాళ్లో వేచిన ఉదయం' పాటను ట్విటర్ వేదికగా షేర్ చేసి తన ఆనందాన్ని బయటపెట్టారు. దీనిని చూసిన నెటిజన్లు హరీశ్కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.'గబ్బర్‌సింగ్' తర్వాత హరీశ్ – పవన్‌కల్యాణ్ కాంబోలో రానున్న సినిమా ఇది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. 'భవదీయుడు భగత్‌సింగ్'గా గతేడాదిలోనే అనౌన్స్ చేసిన ఈ ప్రాజెక్ట్ టైటిల్‌ను 'ఉస్తాద్ భగత్‌సింగ్'గా మారుస్తున్నట్లు ఈ ఏడాది వెల్లడించారు. రాజకీయాలు, ఇతర సినిమా షూట్స్‌తో పవన్ బిజీగా ఉండటం వల్ల ఇప్పటి వరకూ ఆగిన ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూట్ ఇకపై జరగనుంది. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో తొలి రోజు షూట్ జరగనున్నట్లు సమాచారం.




# దుబాయ్‌లో ఉపాసన సీమంతం..

### శ్రీమతిని చూసి మురిసిపోయిన రామ్‌చరణ్



మెగా ఇంటి కోడలు ఉపాసన త్వరలో తల్లికానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెకు పుట్టింటివాళ్లు దుబాయ్‌లో సీమంతం వేడుక నిర్వహించారు. ఉప్సీ సోదరీమణులు అనుష్పాల, సింధూరి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబసభ్యులు, స్నేహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో ఉపాసన–రామ్‌చరణ్ ఫుల్ ఎంజాయ్ చేశారు. పెద్దల నుంచి ఆశీస్సులు తీసుకున్న అనంతరం వీరిద్దరూ బీచ్ వద్ద ఫొటోలకు పోజులిచ్చారు. తన శ్రీమతిని ప్రేమగా ఆలింగనం చేసుకున్న చెర్రీ..ఆమెను చూసి మురిసిపోయారు.

దీనికి సంబంధించిన ఓ వీడియోను ఉప్సీ తాజాగా ఇన్స్టా వేదికగా షేర్ చేస్తూ.. ''మీరు చూపిస్తోన్న ప్రేమకు కృతజ్ఞురాలిని. బెస్ట్ బేబీ షవర్ను ఏర్పాటు చేసిన నా సోదరీమణులకు థ్యాంక్యూ'' అని పేర్కొన్నారు. తన పుట్టినరోజు (మార్చి 27) వేడుకల అనంతరం రామ్చరణ్, తన శ్రీమతి ఉపాసనతో కలిసి గత నెలలో దుబాయ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.